APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 100వ ఆగస్టు 28 శుక్రవారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

## పేలుతున్న ఉల్లిగడ్డ ధరల బాంబు

భీమదేవరపల్లి(వరంగల్): తల్లి చేసే మేలు ఉల్లి చేస్తుందంటారు. రుచితో పాటు ఔషధగుణాలు కలిగిన ఉల్లిని ఎంతో ఇష్టంగా తింటారు. ప్రస్తుతం తెల్ల ఉల్లి కిలోకు రూ.100 చేరువ కాగా, ఎర్ర ఉల్లి రూ.60 నుంచి 70 వరకు ధర పలుకుతోంది. రెండు నెలల కిందట వాహనాల ద్వారా ఎర్ర ఉల్లిని రూ.100కు ఆరు కిలోల చొప్పున అందించేవారు. కిలోకు రూ.20 ఉన్న ఎర్ర ఉల్లి అమాంతం పెరిగి వినియోగదారుడిని బెంబేలెత్తిస్తోంది. ధరలు బాంబుల్లా పేలుతుండటంతో తెల్ల ఉల్లి ఆకాశాన్ని అంటుతోంది. మాంసాహారం, శాకాహారం, చపాతీలు, మిర్చి బజ్జీలు, చిట్టి గ్యారెలు తదితర పదార్థాల్లో కమ్మగా నంజుకుతినే ఉల్లి... ధరాభారంతో ఆందోళన కలిగిస్తోంది. పెరిగిన ధరలు చూసి గృహిణులు సైతం దడుసుకుంటున్నారు. సామాన్య ప్రజలు ఉల్లిని కొనాలంటే ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా ఉల్లిని మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటారు. కానీ అక్కడ వర్షాలు లేక పంటలు పండకపోవడంతో దిగుమతి తగ్గింది.. దీంతో ధర పెరిగింది.

## నేపాల్ వరదలు.. ఏపీ యాత్రికుల క్షేమ సమాచారాలపై లోకేశ్ సమీక్ష

అమరావతి : నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల క్షేమ సమాచారాలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నేపాల్‌లో చిక్కుకున్న ఏడుగురు ఏపీ యాత్రికుల గురించి అడిగి తెలుసుకున్నారు. నలుగురు సురక్షితంగా ఉన్నారని.. మరో ముగ్గురి ఆచూకీ లభ్యం కాలేదని మంత్రికి ఏపీ ఢిల్లీ భవన్ అధికారులు తెలియజేశారు. కుప్పం ప్రాంతానికి చెందిన బాల సుబ్రహ్మణ్యం, ఈషా ఫౌండేషన్ గ్రూప్‌కు చెందిన శశికుమార్, రాజ్యలక్ష్మిల ఆచూకీ లభించలేదని వెల్లడించారు. కనిపించకుండా పోయిన ముగ్గురి ఆచూకీని కనుగొనేందుకు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని లోకేశ్ సూచించారు. చైనాలోని గైరోంగ్ ఎంబసీ వద్ద ఈషా ఫౌండేషన్ సభ్యుడు శశికుమార్ చివరిసారిగా కనిపించినట్లు తెలుస్తోంది. కర్నూలు జిల్లాకు చెందిన భాస్కర్ శాస్త్రి సహా మరో ముగ్గురు.. కైలాస మానససరోవర్ యాత్రకు వెళ్లి వరదల్లో చిక్కుకున్నా.. క్షేమంగానే ఉన్నట్లు అధికారులు తెలిపారు. సురక్షితంగా ఉన్న వారిని వెంటనే తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. యాత్రికుల భద్రతపై భారత రాయబార కార్యాలయం, చైనా, నేపాల్ ఎంబసీలు, గైరోంగ్ ఇమ్మిగ్రేషన్ సెంటర్, ఈషా ఫౌండేషన్ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని మంత్రి లోకేశ్ సూచనలు చేశారు. నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులు, మానస సరోవర్ యాత్రకు వెళ్లిన ఏపీ వాసుల సమాచారాన్ని ఆర్టీజీఎస్ అధికారులు తెలుసుకుంటున్నారు.

# ఏపీ కేబినెట్ విస్తరణపై ఉత్కంఠ.. హోంశాఖ ఎవరికి?



ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలనను పూర్తి చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలను ఈ అక్టోబర్ లోగా నిర్వహించాలని చూస్తోంది. ఆ తరువాత అన్నీ సమీక్షించుకుని మంత్రుల పనితీరుని స్థానిక ఫలితాల తరువాత మరోమారు బేరీజు వేసుకుని పూర్తి స్థాయిలో రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం సాగుతోంది. ఇక కేంద్ర మంత్రి వర్గ విస్తరణతో కూడా ఏపీ మంత్రి వర్గ విస్తరణ ముడిపడి ఉందని అంటున్నారు. కేంద్రంలో కొత్తగా ఎవరికి చాన్స్ ఇస్తున్నారు. ఎంత మందికి చాన్స్ వస్తుంది, ఏ ప్రాంతం, సామాజిక రాజకీయ సమీకరణలను కూడా కూలంకషంగా పరిశీలించుకుని ఏపీలో సమగ్రమైన తీరులో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. ఏపీలో చూస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు కాకుండా ఇరవై నాలుగు మంది మంత్రులు ఉన్నారు. ఒక కేబినెట్ బెర్త్ ఖాళీగా ఉంది. చంద్రబాబు నాలుగవ సారి 2024 జూన్ 12న ఏపీ సీఎం గా బాధ్యతలు స్వీకరించారు. బాబు కేబినెట్ లో ఎపుడూ సీనియర్లు మంత్రులుగా కనిపించేవారు. ఈసారి దానికి భిన్నంగా ఎక్కువ మంది కొత్త వారికి చాన్స్ ఇచ్చారు. మొదటి సారి గెలిచి వచ్చిన వారికి కూడా మంత్రి వర్గంలో చోటు దక్కడం అంటే మామూలు విషయం కాదు. కానీ యువతరానికి పెద్ద పీట వేయాలని అలా నిర్ణయం తీసుకున్నారు. దాంతో పాటుగా సీనియర్లు కొంతమందిని జత చేర్చారు. అయితే ఇరవై నాలుగు మంత్రి మంత్రులలో ఎంత మంది సంతృప్తి స్థాయిలో పనిచేస్తున్నారు అన్నది కూడా కూటమి పెద్దల వద్ద నివేదికలు ఉన్నాయని అంటున్నారు. శాఖల వారీగా మంత్రుల పనితీరుని ఎప్పటికప్పుడు మధింపు చేస్తూ ర్యాంకులను కూడా చంద్రబాబు ఇస్తున్నారు. కొందరి పనితీరుని మార్చుకోమని కూడా కోరుతున్నారు. అయినా సరే ఆశించిన స్థాయిలో మార్పు రాలేదన్నది అయితే ఉంది. అయితే ఇపుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. అందుకే విస్తరణ వంటి తేనెతుట్టెను కదపడం లేదని అంటున్నారు. వ్యూహాత్మకంగానే విస్తరణను మరిన్నాళ్ళకు వెనక్కి నెట్టారని అంటున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన శాఖల తీరు ఎలా ఉన్నా లా అండ్ ఆర్డర్ విషయంలో సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. అనేక సంఘటనలు జరుగుతున్నాయి కానీ నియంత్రించే విధంగా హోం మంత్రి పని తీరు లేదన్న విమర్శలు ఉన్నాయి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే కొన్ని సందర్భాలలో బాహాటంగానే హోం శాఖ పనితీరు మీద విమర్శలు చేశారు. ఇక తాజాగా చంద్రబాబు అయితే ఏకంగా స్టేషన్ లో ఉన్న ఎస్సై స్థాయి అధికారి నుంచి రాష్ట్ర డీజీపీ వరకూ మొత్తం అధికారులతో లా అండ్ ఆర్డర్ మీద సుదీర్ఘమైన సమీక్షను నిర్వహించారు. ఇది ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టి సీరియస్ గానే వ్యవహరించారు అని చెప్పడానికి ఉదాహరణ అని అంటున్నారు. మరో వైపు విపక్షానికి కీలకమైన హోం శాఖ వంటి వాటి ద్వారానే అస్త్రాలు అందుతున్నాయన్న చర్చ కూడా కూటమిలో ఉందని అంటున్నారు. విస్తరణలో హోం శాఖ వేరే వారికి వెళ్తుందని ప్రచారం సాగుతోంది. అయితే హోంశాఖ ఎవరికి ఇస్తారు అన్నది కూడా ఇపుడు పెద్ద ప్రశ్నగా ఉంది. ఎవరికి ఇచ్చినా ఇది క్లిష్టమైన కష్టమైన శాఖ అని అంటున్నారు. గతంతో పోలిస్తే నేరాలు ఘోరాలు పెరిగిపోతున్నాయి. ఎంత టెక్నాలజీ వస్తున్నా అది కూడా నేరగాళ్ళు తమకు అనుకూలంగా మార్చుకుంటున్న నేపథ్యం ఉంది. ఇక హోం శాఖ అంటే సెల్యూట్ ని పోలీసుల నుంచి అందుకోవడం తప్ప ప్రత్యేకంగా ఏమీ ఉండదని అంటున్నారు. పైగా నిత్యం ఏదో ఒకటి జరుగుతూనే ఉంటుంది. దాంతో టెన్షన్ విపక్షాల నుంచి విమర్శలు వస్తూంటాయి. దాంతో హోం శాఖ పట్ల గతంలో చాలా మంది మోజు చూపించినా ఇపుడు అయితే ఎందుకొచ్చిన తలనొప్పి అని భావిస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. ఇక చూస్తే వైసీపీ హయాం నుంచి వరసగా ఏడేళ్ళుగా మహిళలే ఈ శాఖను నిర్వహిస్తూ వస్తున్నారు. ఈసారి మాత్రం మగవారికి ఇవ్వవచ్చు అని అంటున్నారు. వీలైతే మిత్ర పక్షాలకు కూడా ఇచ్చే వీలుందని అంటున్నారు. మరి కొత్త హోం మంత్రి ఎవరు అన్నది తెలియాలంటే కొన్ని నెలలు ఆగాల్సిందే అని అంటున్నారు.

# బాబు ఊహించిందే నిజమైంది.. వైసీపీ కోర్టుకెక్కింది!




ఏపీ సీఎం చంద్రబాబు ఊహించిందే జరిగింది!. స్థానిక సంస్థల ఎన్నికలను అక్టోబరులో నిర్వహించాలని బాబు నిర్ణయించారు. తద్వారా.. కేంద్రం ఇచ్చే 16వ ఆర్థిక సంఘం నిధులను తీసుకురావాలని లెక్కలు వేసుకున్నారు. సుమారు 12 వేల కోట్ల రూపాయల మేరకు ఆయా పంచాయతీలు, నగర పాలక సంస్థలకు ఈ నిధులు అందనున్నాయి. తద్వారా పనులు వేగంగా చేసేందుకు.,. అభివృద్ధి బాట పట్టించేందుకు అవకాశం ఉంటుందని లెక్కలు వేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అక్టోబరు నాటికి నోటిఫికేషన్ ఇచ్చేసి.. ఎన్నికలకు వెళ్లేలా ప్లాన్ చేశారు. అయితే.. ఈ ఎన్నికల ప్రక్రియకు, కేంద్రం నుంచి వచ్చే 16వ ఆర్థిక సంఘం నిధులకు వైసీపీ అడ్డుతగిలే అవకాశం ఉందని బాబు ఇటీవల అంచనా వేసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రులకు కూడా చెప్పారు. --వైసీపీ అడ్డుపడే అవకాశం ఉంది. దీనిపై మనం ఆలోచన చేయాలి. కోర్టుకు వెళ్తారో.. లేక కేంద్రం వద్ద అడ్డు పెడతారో చూడాలి.-- అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన వేసిన అంచనా అక్షరాల నిజమైంది. తాజాగా వైసీపీ స్థానిక ఎన్నికల విషయంపై హైకోర్టును ఆశ్రయించింది. అక్టోబరు 3వ తేదీకి ముందే నోటిఫికేషన్ ఇచ్చే ఆలోచనలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉందని.. దీనిని అడ్డుకోవాలని కోరింది. దీనికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియను వైసీపీ బూచిగా చూపించింది. ఈ ఏడాది సర్ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా పూర్త యిందని.. ఈ క్రమంలో 40 లక్షల మందికిపైగా ఓట్లను తొలగించారనితెలిపింది. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి తుది ఓటర్ల జాబితా అక్టోబరులో ప్రకటించనున్నారని పేర్కొంది. ఆ జాబితా ఆధారంగానే ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర సర్కారును , రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించాలని కోరుతూ.. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో బుధవారం రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన కోర్టు విచారణకు స్వీకరించింది. ప్రొటీన్ పౌడర్‌లో విషం.. బయటపడ్డ సంచలన నిజాలు అయితే.. వైసీపీ ఆరోపిస్తున్నట్టుగా.. స్థానికసంస్థల్లో ఎవరికీ అన్యాయం జరగబోదని ఎన్నికల సంఘం చెబుతోంది. ఈ ఏడాది జనవరి 1వ తేదీ నాటికి ఎవరికి ఓటు హక్కు ఉంటే వారంతా స్థానిక ఎన్నికల్లో ఓటు వేసుకునే అవకాశం ఇస్తామని.. అది అన్నా పార్టీలకు(వైసీపీ సహా) మేలు చేస్తుందని చెబుతోంది. కానీ, వైసీపీ వ్యూహం వేరేగా ఉంది. అక్టోబరులోగా ఎన్నికలు జరగకపోతే.. కేంద్రం నుంచి వచ్చే సుమారు 12 వేల కోట్ల రూపాయలు రద్దయిపోతాయి. తద్వారా.. ప్రభుత్వం ఇరుకున పడుతుంది. ఇదే ఇప్పుడు వైసీపీ లక్ష్యంగా ఉందని.. అందుకే కోర్టు మెట్లు ఎక్కిందని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 16 ఏళ్ల వయసులో మీరేం చేశారు బాస్?

## ఏఐతో తండ్రికే రూ.2 లక్షల జీతం ఇస్తున్న కేరళ కుర్రాడు



సాధారణంగా 16 ఏళ్ల వయసులో కుర్రాళ్లు ఏం చేస్తారు? "అమ్మా.. ఓ యాభై రూపాయలివ్వు.. దోస్తులతో సమోసా తిని వస్తా" అని పాకెట్ మనీ కోసం దేబిరిస్తారు. లేదంటే 'ఇన్‌స్టాగ్రామ్'లో రీల్స్ స్క్రోల్ చేస్తూ పరీక్షల్లో 'పాస్ మార్కులు వస్తే చాలు దేవుడా' అని దండాలు పెట్టుకుంటారు. కానీ కేరళకు చెందిన రౌల్ జాన్ అజు అనే 16 ఏళ్ల కుర్రాడు మాత్రం జనాన్ని తీవ్రంగా డిప్రెషన్‌లోకి నెట్టేస్తున్నాడు. ఎందుకంటే ఈ వయసులోనే తండ్రి దగ్గర పాకెట్ మనీ తీసుకోవడం మానేసి రివర్స్‌లో తన తండ్రికే నెలకు రూ. 2 లక్షల జీతం ఇస్తున్నాడు. అవును.. మీరు విన్నది నిజమే.. తండ్రి కొడుక్కి పాకెట్ మనీ ఇవ్వడం పాత ట్రెండ్.. కొడుకే తండ్రిని తన కంపెనీలో ఉద్యోగిగా పెట్టుకుని నెలానెలా రూ.2 లక్షల శాలరీ వేయడం లేటెస్ట్ ట్రెండ్.. ఈ సీన్ చూస్తుంటే సదరు తండ్రికి రోజువారీ లైఫ్‌లో ఎలాంటి విచిత్రమైన పరిస్థితి ఎదురవుతుందో ఊహించుకుంటేనే నవ్వొస్తోంది. ఇంట్లో "రేయ్ రౌలూ.. సరిగ్గా చదువుకో" అని తండ్రి గద్దించబోతే, "ముందు మీ కేపీఐ టార్గెట్లు పూర్తి చేయండి నాన్నా వచ్చే నెల జీతంలో కోత విధిస్తా!" అని కొడుకు బెదిరించే వెసులుబాటు కూడా రౌల్‌కి ఉందేమో.. తొమ్మిదేళ్ల చిన్నారి వయసులో మనమంతా రోబో సినిమాలు చూసి మురిసిపోతుంటే ఈ 'ఏఐ వండర్ కిడ్' మాత్రం ఏ శిక్షణా లేకుండా సొంతంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేర్చేసుకున్నాడట. మనకి ఆ వయసులో పబ్జీ, ఫ్రీ ఫైర్‌లలో గేమింగ్ లాజిక్స్ తప్ప ఇంకేం అబ్బవు, కానీ రౌల్ మాత్రం కోడింగ్ పాఠాలు వండించి తాగేశాడు. అక్కడితో ఆగితే అతన్ని భారతీయుడు అని ఎలా అంటాం? వెంటనే ఒక ఏఐ స్టారప్ పెట్టేశాడు. ఇప్పుడు అందులో తండ్రితో సహా 15 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పోనీ తానొక్కడే బాగుపడ్డాడా అంటే అదీ లేదు.. ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు ఏఐ పై క్లాసులు పీకి పడేశాడు. అంటే మనకి ఇన్‌స్టా రీల్స్ చూడటానికి రోజూ 2జీబీ డేటా సరిపోకపోతుంటే.. ఈ కుర్రాడు దేశంలో సగం మందికి టెక్నాలజీ నూరిపోస్తున్నాడన్నమాట.ఙాశ్రీంశీ =ఝుః – అవినీతిలో ఐకమత్యం ! "వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే" అని సుభాషితాలు చెప్పడానికి బాగానే ఉంటుంది కానీ, ఇలాంటి వార్తలు చూసినప్పుడే సగటు పక్కింటి అబ్బాయిల తండ్రులకు కోపం నరాలు జివ్వుమంటాయి. మీ ఇంట్లో 16 ఏళ్ల పిల్లాడు ఇంకా ఫోన్లో గేమ్స్ ఆడుతూ కనిపిస్తే ఈ కేరళ కుర్రాడి కథ చెప్పి క్లాస్ పీకడం ఖాయం. కాబట్టి యువతరామా.. కాస్త జాగ్రత్తగా ఉండండి.. రౌల్ జాన్ అజు లాంటి వాళ్లు మార్కెట్లోకి వచ్చాక మన సోమరితనానికి గ్లోబల్ లెవెల్లో ముప్పు వాటిల్లేలా ఉంది.

# కేరళం నుంచే పవన్...పవర్ ఫుల్ లోకల్ వ్యూహం !



స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన ఎంత పట్టుదలగా ప్రతిష్టగా తీసుకుంటోంది అన్నది అందరికీ తెలిసిందే. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ 30 శాతం కంటే తక్కువ సీట్లలో పోటీ చేసేది లేదని జనసేన అధినాయకత్వం ఫుల్ క్లారిటీతో ఉంది. మిత్రుల మధ్య సీట్ల సర్దుబాటు 2026 లో ఉన్న బలాబలాల ఆధారంగా జరగాలని కూడా గట్టిగా కోరుతోంది. 2024 కంటే ఇపుడు తమకు ఎంతో బలం పెరిగిందని కూడా చెబుతోంది. తగ్గేది లేదన్న సందేశాన్ని బిగ్గరగానే కూటమిలో వినిపిస్తోంది. దాంతో సీట్ల సర్దుబాటు ఏ విధంగా సాగుతుంది అన్న చర్చ ఒక వైపు ఉండగానే జనసేన తన పార్టీని స్థానిక ఎన్నికల వైపు వడివడిగా నడిపిస్తోంది. ప్రస్తుతం కేరళంలో ప్రకృతి వైద్యం తీసుకుంటున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అక్కడ నుంచే మొత్తం లోకల్ బాడీ ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేన ఆత్మీయ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కీలకమైన సమావేశంలో జనసేన పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు, పార్టీ నుంచి వివిధ బాధ్యతలలో ఉన్న పలు కార్పొరేషన్ చైర్మన్లు, 2019 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసిన జనసేన అభ్యర్థులు, అలాగే 2021 స్థానిక ఎన్నికల్లో కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలుగా పార్టీ తరఫున పోటీ చేసిన వారు ఈ కీలకమైన సమావేశంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలలో అనేక అడ్డంకులను రాజకీయ ఒత్తిళ్లను అధిగమించి కార్పొరేటర్లుగా, కౌన్సిలర్లుగా జడ్పీటీసీలుగా ఎంపీటీసీలుగా వందలమంది జనసేన నుంచి పోటీ చేసిన నేపథ్యంలో ఈ ఆత్మీయ సమావేశంలో వీరిని ఏరి కోరి మరీ భాగస్వాములను చేశారు. పవన్ మార్గదర్శకత్వంలో : ఇక జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావడంపై ఈ ఆత్మీయ సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. పవన్ అందించిన మార్గదర్శకాలు ఆయన ఇచ్చిన సూచనలను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వివరిస్తారని అంటున్నారు. ఈ సమావేశానికి ముందు అదే రోజున స్థానిక ఎన్నికల విధి విధానాల కోసం 14 మంది సభ్యులతో ప్రత్యేకంగా ఏర్పాటైన కమిటీ సమావేశం కూడా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉంటుందని అంటున్నారు. అంటే పకడ్బందీగానే ఈ కీలక సమావేశం జరుగుతుందని అంటున్నారు. ఈ సందర్భంగా స్థానిక వ్యూహాన్ని జనసేన చర్చిస్తుందని చెబుతున్నారు. జనసేనకు బలం ఉన్న చోట సీటు తీసుకోవాల్సిందే పోటీ చేయాల్సిందే అన్నది పార్టీ ఆలోచనగా ఉంది. పార్టీ విస్తరణకు పటిష్టతకు ఇంతకు మించిన చాన్స్ వేరొకటి రాదని కూడా భావిస్తున్నారు. అంతే కాదు పార్టీలో పోటీ చేసేందుకు ఎంతో మంది ఉత్సాహవంతులు సిద్ధంగా ఉన్నారని వారిలో నిలిచి గెలిచే వారికి టికెట్లు ఇస్తామని పార్టీ వర్గాలు అంటున్నారు. జనసేన పోటీ చేసే చోట్ల మిత్రులు సహకరించాలని కూడా కోరబోతున్నారు. అలాగే మిత్రులు పోటీ చేసిన చోట జనసేన నుంచి కూడా సహకారం ఉంటుందని స్పష్టంగా చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీకి అవకాశం ఇవ్వకుండా కూటమి ఐక్యతను చాటుకోవాలని కూడా జనసేన అభిప్రాయపడుతోంది.

# రామ్‌దేవ్ బాబా నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలా వేలాడుతున్నారా?



యోగాగురువు రామ్‌దేవ్ బాబా చేసిన వాఖ్యలకు బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'ఆయన (రామ్‌దేవ్) నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలాగా వేలాడుతున్నారా' అని ప్రశ్నించారు. గతంలో నీట్ లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులను కంగన విమర్శించిన విషయం తెలిసిందే. నిరసనకారులను జనరేషన్ గట్టర్(అంటే మురికి తరమని అర్థం) అని దూషించారు. అయితే ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆమె సర్వత్రా విమర్శలు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కంగన వ్యాఖ్యలపై రామ్‌దేవ్ బాబా ఘాటుగా స్పందించారు. యువతను జనరేషన్ గట్టర్ అనడానికి ఆమె అర్హతేంటని ప్రశ్నించారు. కంగన జీవితం ఎలాంటిదో అందరికీ తెలుసని మండిపడ్డారు. అలాంటి వారి గురించి మాట్లాడడం తనకు ఇష్టం లేదన్నారు. రామ్‌దేవ్ విమర్శలకు తాజాగా కంగన కౌంటర్ ఇచ్చారు. 'నా జీవితం గురించి, నా వ్యక్తిత్వం గురించి రామ్‌దేవ్‌కు ఎలా తెలుసు? ఆయన నా బెడ్‌రూమ్‌లో గబ్బిలంలాగే వేలాడుతూ ఈ విషయాలు గమనిస్తున్నారా?' అంటూ ఆమె సెటైర్లు వేశారు. యోగాగురువు నుంచి వ్యాపారవేత్తగా మారిన ఆయన తనకు వ్యక్తిత్వం నేర్పకూడదని ధ్వజమెత్తారు. సనాతన ధర్మంతో మొదలై పక్కా వ్యాపారిగా రామ్‌దేవ్ బాబా మారిపోయారని విమర్శించారు. ఆయుర్వేద మందులు అమ్మే స్థాయి నుంచి లోదుస్తులు అమ్మే స్థాయికి ఆయన వ్యాపారం దిగజారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా గతంలో రామ్‌దేవ్‌కు సంబంధించిన పతాంజలి సంస్థపై కంగన కోర్టులో కేసు కూడా వేశారు. ఆ సంస్థ ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొన్నారు.

# నేపాల్ వరదల్లో 300 మంది భారతీయుల గల్లంతు..



నేపాల్‌లో ప్రకృతి వైపరీత్యం తీవ్ర విషాదాన్ని నింపింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు మరియు కొండచరియలు విరిగిపడటంతో ఆ దేశం అతలాకుతలమైంది. పట్టణాలు, గ్రామాలు నీటమునిగి ప్రాణ, ఆస్తి నష్టం భారీగా నమోదైంది. ఈ క్రమంలో నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ చేసిన ఒక ప్రకటన భారత్‌లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. వరదలు, కొండచరియల ధాటికి సుమారు 300 మంది భారతీయ యాత్రికులు గల్లంతైనట్లు మంత్రి శిశిర్ ఖనాల్ అధికారికంగా వెల్లడించారు. గల్లంతైన వారిలో అత్యధికులు పవిత్ర మానస సరోవర యాత్రకు వెళ్లిన భక్తులేనని ఆయన స్పష్టం చేశారు. వారితో పాటు మరో 500 మంది విదేశీయుల ఆచూకీ కూడా దొరకడం లేదని తెలిపారు. ప్రస్తుతం రెస్క్యూ బృందాలు మరియు భద్రతా సిబ్బంది గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. రసువా జిల్లాలో విషాదకర పరిస్థితులు నేపాల్‌లోని రసువా ప్రాంతంలో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. ఇక్కడ సంభవించిన ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 160 మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది గల్లంతయ్యారని ప్రభుత్వం తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనే వార్తలు బాధితులను కలవరపెడుతున్నాయి. ముఖ్యమైన వంతెనలు కొట్టుకుపోవడం, రహదారులు ధ్వంసం కావడంతో సహాయక చర్యలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. మానస సరోవర్ యాత్రకు వెళ్లిన తమ కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియకపోవడంతో భారతీయ కుటుంబాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. యాత్రికుల సమాచారం కోసం బంధువులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. భారత ప్రభుత్వం, విదేశాంగ శాఖ వెంటనే స్పందించి నేపాల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, గల్లంతైన వారి వివరాలను సేకరించి బాధితుల కుటుంబాలకు సహాయం అందించాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం మరియు గల్లంతైన వారిని గుర్తించడమే ప్రధాన లక్ష్యంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు సహాయక చర్యలు పూర్తయిన తర్వాత వెల్లడికానున్నాయి.

# ఖేల్ కీ బాత్ పీఎం కే సాథ్..

## యువ అథ్లెట్లతో ప్రధాని వర్చువల్ ఇంటరాక్షన్



దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు(గురువారం)నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్(డైలాగ్) కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిధ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అథ్లెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

## ఆలయ పునః నిర్మాణానికి భూరి విరాళాలు



ఐ. పోలవరంఆగస్ట్ 27( జియస్ బి వార్త) మురమళ్ల: మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణానికి దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. గురువారం హైదరాబాద్‌కు చెందిన ఏ. ఆశిష్ రూ. 1 లక్ష, ముమ్మిడివరానికి చెందిన తాడి వెంకటరెడ్డి రూ. 1,00,116 విరాళాలను ఆలయ చైర్మన్‌కు అందజేశారు. విరాళాలు అందించిన దాతలకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ మర్యాదలతో శేషవస్త్రం, స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసి సత్కరించారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు పర్యవేక్షణలో ఆలయ పునః నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం గర్భాలయం, అంతరాలయం, నంది మండపం నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. రూ. 1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ విరాళం అందించే దాతల పేర్లను శిలాఫలకంపై ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ పునః నిర్మాణానికి సహకరిస్తున్న దాతలను ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి. సత్యనారాయణ అభినందించారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి కతారి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠకు తెర.. ఏడుగురు మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న సమాచారం

### ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు



డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి వేటకు వెళ్లి గత 23 రోజులుగా ఆచూకీ లేకుండా ఉన్న ఏడుగురు మత్స్యకారులు క్షేమంగా ఉన్నారన్న సమాచారం అందడం పట్ల ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్షేమంగా పశ్చిమ బెంగాల్ తీరంలో ఉన్న బాధితులతో శాసనసభ్యుల వారు టెలిఫోన్ లో మాట్లాడారు ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు త్వరలోనే సొంత ఇళ్లకు చేరే ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. మత్స్యకారుల కోసం గత 23 రోజులుగా నిరంతరం గాలింపు చర్యలు చేపట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాలకు, సహకరించిన అధికారులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించడం అభినందనీయమన్నారు. ఏడుగురు మత్స్యకారులు త్వరితగతిన సురక్షితంగా తమ స్వగ్రామాలకు చేరుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. గత 23 రోజులుగా ఆందోళనలో ఉన్న వారి కుటుంబ సభ్యుల్లో ఆనందం నింపిన ఈ శుభవార్త ఎంతో సంతోషాన్ని కలిగించిందని దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు.

## వినీల్ ఆర్థోకేర్ ఆసుపత్రి ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు బోస్, సత్యం పౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం





రామచంద్రపురం, ( జి ఎస్ బి వార్త) : రామచంద్రపురం లో నూతనంగా ఏర్పాటు చేసిన వినీల్ ఆర్థోకేర్ హాస్పటల్ ను మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్ తండ్రి, సత్యం పౌండే షన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినీల్ ఆర్థో కేర్ హాస్పిటల్ డాక్టర్ కే. వినిల్ చౌదరి మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలు ఎముకలు, కీళ్లు నొప్పులు, కీళ్లవాతవ సమస్యల తో బాధపడే వారు కాకినాడ రాజమండ్రితదితర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఆ ఇబ్బందులను పడకుండా, ఆర్తో సమస్యతో బాధపడే వారికి అందుబాటులో ఉండే విధంగా ఇక్కడ అత్యాధునిక ఆర్తో పరికరాలతో వైద్యం అందించేందుకు వినీల్ ఆర్థోకేర్ హాస్పిటల్ ను ఇక్కడ ఏర్పాటు చేసామని వివరించారు.ప్రతిరోజూ హాస్పటల్లో మధ్య తరగతి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్కువ ఖర్చులతో సామాన్య, ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఆర్తో సమస్యతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటి చైర్మన్ అక్కల రిస్వంత రాయ్,జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,మున్సిపల్ కమీషనర్ కె వి ఆర్ కె రాజు, కలపాల వెంకట రమణ కుమార్,లక్ష్మి,వికాస్ విద్యా సంస్థల అధినేత వాసంశెట్టి వెంకట రమణ, మాజీ కౌన్సిలర్ వైట్ల సూర్య ప్రకాష్ రావు, గాదం శెట్టి శ్రీ ధర్, కంచుమర్తి బాబురావు,ఎర్రంశెట్టి రామరాజు కాపు తదితరులు పాల్గొన్నారు.

## పవర్స్ ఎయిడెడ్ పాఠశాలకు ఛాంబర్ ట్రస్ట్ వితరణ

రాజమహేంద్రవరం, ఆగస్టు 27 : స్థానిక గౌతమి ఘాట్ రాజమండ్రి వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక బైపాస్ రోడ్డులోని ఆంధ్రానగర్ లోని పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికొన్నత పాఠశాల వారి అభ్యర్థన మేరకు విద్యార్థుల సులభ విద్యాభ్యాసం నిమిత్తం స్కూల్ నిమిత్తం 43 ఇంచెస్ టివి,ఒక ప్రింటర్ ను ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఇయ్యపు మురళీధర్,గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్ గుప్తా,సహాయ కార్యదర్శి యలమర్తి వెంకటేశ్వరరావు( బాబు ),డైరెక్టర్స్ లక్కోజు వీరభద్రరావు(లక్కోజి), మండవిల్లి వెంకట్రాజు(రాజా ) తదితరుల చేతుల మీదుగా స్కూల్ హెచ్ ఎం - కరెస్పాండంట్ పద్మజ,మాస్టర్ పరస జగన్నాథంలకు అందజేశారు.

## హైదరాబాద్'యశోద'లో అందుబాటులోకి అత్యాధునిక కేన్సర్ చికిత్స

### అధునాతన 'జన్యు విశ్లేషణ' (ఎన్జీఎస్) ల్యాబ్ ఏర్పాటు.. వెల్లడించిన క్యాన్సర్ నిపుణుడు డాక్టర్. శిఖర్ కుమార్.




కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారిని సమూలంగా తుదముట్టించే దిశగా ఆధునిక వైద్యరంగం మరో చారిత్రాత్మక ఘట్టానికి హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ నాంది పలికిందని కేన్సర్ నిపుణులు డాక్టర్ శిఖర్ కుమార్ వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్న హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి, క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సా రంగంలో ఓ విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు.కాకినాడ జిఆర్టీ హోటల్లో ఆయన మాట్లాడుతూ రోగి జన్యు నిర్మాణాన్ని అత్యంత లోతుగా విశ్లేషించి, వారి శరీర తత్వానికి, క్యాన్సర్ కణాల స్వభావానికి కచ్చితంగా సరిపోయే వైద్యాన్ని అందించే 'ఇన్-హౌస్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్' (అధునాతన జన్యు విశ్లేషణ) సదుపాయాన్ని యశోద ఆసుపత్రి ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ నూతన సాంకేతికత ద్వారా క్యాన్సర్ వ్యాధి మూలాలను ప్రాథమిక దశలోనే సులభంగా ఛేదించి, మరణాల శాతాన్ని గణనీయంగా తగ్గించే అద్భుతమైన అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుత వైద్య విధానం వేగంగా కచ్చితమైన జన్యు ఆధారిత క్యాన్సర్ వైద్యం వైపు మళ్లుతోందని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు క్యాన్సర్ కణాలతో పాటు ఆరోగ్యకరమైన కణాలను కూడా దెబ్బతీసే కీమోథెరపీ విధానంపైనే ఎక్కువగా ఆధారపడేవారని, కానీ ఇప్పుడు జన్యుపరమైన మార్పులను పసిగట్టే సాంకేతికతతో కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడి చేసే మందులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ముఖ్యంగా ఆధునిక విధానాలైన టార్గెటెడ్ ఓరల్ థెరపీలు (లక్షిత నోటి మందులు), రోగి సొంత రోగనిరోధక వ్యవస్థను పటిష్టం చేసి క్యాన్సర్‌పై పోరాడేలా చేసే ఇమ్యూన్ చెక్‌పాయింట్ ఇన్హిబిటర్స్ వంటివి రోగుల జీవితకాలాన్ని అమాంతం పెంచడంతో పాటు, వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తున్నాయని ఆయన విశ్లేషించారు.యశోద ఆసుపత్రి ప్రాంగణంలోనే సొంతంగా ఈ ఎన్జీఎస్ ల్యాబ్‌ను నెలకొల్పడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని వైద్య బృందం వెల్లడించింది. బయటి ల్యాబ్‌లపై ఆధారపడాల్సిన అవసరం లేకపోవడం వల్ల, అతి తక్కువ ఖర్చుతోనే రోగుల జన్యు నివేదికలు అత్యంత వేగంగా చేతికి అందుతాయన్నారు. సమయం ఎంతో విలువైందిగా భావించే క్యాన్సర్ వైద్యంలో, ఊపిరితిత్తులు, రొమ్ము, జీర్ణాశయ సంబంధిత క్యాన్సర్లతో పాటు ఇతర అత్యంత సంక్లిష్టమైన కేసుల్లో తక్షణమే సరైన చికిత్సా నిర్ణయాలు తీసుకోవడానికి ఈ స్వదేశీ వ్యవస్థ ఒక బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని,రోగి శరీరంలోని మ్యుటేషన్లను కచ్చితంగా గుర్తించడం ద్వారా, ఏ మందు పనిచేస్తుందో, ఏది పనిచేయదో ముందే నిర్ధారించుకుని వైద్యం ప్రారంభించే వెసులుబాటు ఈ సాంకేతికత సొంతమన్నారు. అత్యాధునిక సాంకేతికతను కేవలం సంపన్నులకే పరిమితం చేయకుండా, సామాన్యులకు సైతం చేరువ చేయాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇక్కడ ఇప్పటికే అనుభవజ్ఞులైన వివిధ విభాగాల నిపుణుల బృందంతో పాటు, అత్యాధునిక రోబోటిక్ ఆంకో సర్జరీ, దేశంలోనే మొట్టమొదటి అధునాతన రేడియేషన్ థెరపీ వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు వీటికి తోడుగా అత్యంత కీలకమైన ఎన్జీఎస్ సదుపాయం కూడా అనుసంధానం కావడంతో క్యాన్సర్ రోగులకు అవసరమైన ప్రపంచస్థాయి సమగ్ర వైద్య సేవలు ఒకే గొడుగు కింద లభిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ టీం లీడర్ కే చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రాట ఉత్సవం



కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : వినాయక చవితి సందర్భంగా మెయిన్ రోడ్డు శ్రీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వినాయక ఆలయంలో గురువారం ఉదయం రాట ఉత్సవం ఘనంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఆలయం లో కమిటీ చైర్మన్ గోకరకొండ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులచే శాస్త్రవేత్తంగా పూజ చేయించారు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మనం వివి శ్రీనివాసరావు ,శ్రీమతి ఉరకరణం శ్రీదేవి ,నాదెళ్ల వెంకటలక్ష్మి కుమారి, శ్రీమతి పందిరి సూర్యకుమారి, పోలిపల్లి జగన్ మోహన్ రావు ,పట్నాల వెంకటరమణ ,నరం శ్రీనివాసరావు, శ్రీమతి పేరూరి మాధవి మహాలక్ష్మి, కార్య నిర్వహణ అధికారి వీరభద్రరావు పలువురు పాల్గొన్నారు. చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 14 నుండి గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం ప్రత్యేక పూజలు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమం ఈ తొమ్మిది రోజులు పాటు జరుగుతుందని చెప్పారు. శాసనసభ్యులు శ్రీ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఈ విశేష కార్యక్రమాలు కమిటీ సభ్యులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించదల్చామని చెప్పారు. భక్తులందరూ పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. రాట ఉత్సవ పూజా కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సీనియర్ తెలుగుదేశం నాయకులు బచ్చు శేఖర్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## 50వ వార్డులో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం

### - కూటమి ప్రభుత్వ అభివృద్ధి వివరించినలికాశి నవీన్ కుమార్

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) రాజమండ్రి నగరంలోని 50వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వారకి పార్టీ కార్యక్రమాలను వివరించారు.ప్రజలతో మమేకమైన టీడీపీ శ్రేణులు వార్డు అభివృద్ధి, స్థానిక సమస్యలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలతో వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాశీ నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ మరికుర్తి రవి యాదవ్, వార్డు కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాకినాడ భోగిగణపతి పీఠంలో సెప్టెంబర్ 14 నుంచి గణపతి నవరాత్రి దీక్షలు

కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : స్థానిక సూర్యారావుపేట, దూసర్లపూడి వారి వీధిలోని స్వయంభువు భోగి గణపతి పీఠంలో సెప్టెంబర్ 14 నుంచి 22 వరకు 44వ గణపతి నవరాత్రి ఉత్సవాలు, దీక్షలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు పీఠం వ్యవస్థాపక ఉపాసకులు రమణరాజు, వరలక్ష్మి దంపతులు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ తొమ్మిది రోజుల పాటు దీక్ష చేపట్టే భక్తులు వినాయక చవితి పర్వదినాన గంధం రంగు వస్త్రాలు ధరించి మాలధారణ చేయాలని సూచించారు. భాద్రపద మాసంలో చేపట్టే ఈ 9 రోజుల నవరాత్రి దీక్ష ద్వారా మండల కాలం దీక్ష చేసినంత విశేష ఫలితం దక్కుతుందని, మహాగణపతి అనుగ్రహ రక్ష లభిస్తుందని వారు తెలిపారు. ఉదయం, రాత్రి సమయాల్లో సహస్రనామ పారాయణ పూజలు ఉదయం వేళల్లో అల్పాహారం, మధ్యాహ్నం భిక్షా సదుపాయం దీక్షా విరమణ అనంతరం ఆరాధకులకు నూతన వస్త్రాల బహుకరణ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దీక్షల్లో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.



## ఉత్తరకంచిని రాష్ట్రంలోనే తొలి 'నెట్ జీరో' మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దాలి :

### ఎంపీ సానా సతీష్ బాబు



కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ఉత్తరకంచి గ్రామాన్ని 100 శాతం సోలార్ విద్యుత్, బయోగ్యాస్ వినియోగంతో రాష్ట్రంలోనే ఆదర్శ 'నెట్ జీరో మోడల్ విలేజ్'గా తీర్చిదిద్దాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం కొప్పవరంలోని ఎంపీ కార్యాలయంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పంచాయతీ, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రాజెక్ట్ రూపకల్పనపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నెట్ జీరో విధానం అమలు కోసం ఉత్తరకంచి గ్రామంలో ఇంటింటి సర్వే (డోర్ టు డోర్) చేపట్టాలి. ప్రతి ఇంటి విద్యుత్ వినియోగం, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు అవకాశాలు, వ్యవసాయ సోలార్ పంపులు, బయోగ్యాస్ ప్లాంట్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ల స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించాలి.సోలార్ విద్యుత్ వినియోగం వల్ల తగ్గే ఖర్చులు, ప్రభుత్వ రాయితీలు, మిగులు విద్యుత్‌తో భవిష్యత్తులో సమకూరే ఆదాయ అవకాశాలపై గ్రామస్తులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి.? అన్ని శాఖల సమన్వయంతో పనులు పూర్తి చేసి, రాబోయే అక్టోబర్ నాటికి ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.ప్రాజెక్ట్ ప్రగతి, సర్వే నివేదిక, నిధుల సమీకరణ, మౌలిక సదుపాయాల కల్పనపై సెప్టెంబర్ 10న మరోసారి సమగ్ర సమీక్ష నిర్వహించి నివేదికలు పరిశీలిస్తామని ఎంపీ స్పష్టం చేశారు.?ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ తోట నవీన్, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్ (రాజేష్ సరిపెల్ల), జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, విద్యుత్ శాఖ కాకినాడ జిల్లా ఎస్ఈ రాజేశ్వరి, జగ్గంపేట ఈఈ వీరభద్రారావు, ప్రత్తిపాడు ఏఈ శ్రీనివాసరావు, ఏఈలు బి.కుమార్, సూర్యనారాయణ, జి.చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి కి భక్తిశ్రద్ధలతో రాట ఉత్సవం.



కాకినాడ ఆగస్టు 27(జిఎస్ బి వార్త) : వినాయక చవితి సందర్భంగా మెయిన్ రోడ్డు శ్రీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వినాయక ఆలయంలో గురువారం ఉదయం రాట ఉత్సవం ఘనంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఆలయం లో కమిటీ చైర్మన్ గోకరకొండ చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కమిటీ సభ్యులచే శాస్త్రవేత్తంగా పూజ చేయించారు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మనం వివి శ్రీనివాసరావు ,శ్రీమతి ఉరకరణం శ్రీదేవి ,నాదెళ్ల వెంకటలక్ష్మి కుమారి, శ్రీమతి పందిరి సూర్యకుమారి, పోలిపల్లి జగన్ మోహన్ రావు ,పట్నాల వెంకటరమణ ,నరం శ్రీనివాసరావు, శ్రీమతి పేరూరి మాధవి మహాలక్ష్మి, కార్య నిర్వహణ అధికారి వీరభద్రరావు పలువురు పాల్గొన్నారు. చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 14 నుండి గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఉదయం ప్రత్యేక పూజలు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమం ఈ తొమ్మిది రోజులు పాటు జరుగుతుందని చెప్పారు. శాసనసభ్యులు శ్రీ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఈ విశేష కార్యక్రమాలు కమిటీ సభ్యులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించదల్చామని చెప్పారు. భక్తులందరూ పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. రాట ఉత్సవ పూజా కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సీనియర్ తెలుగుదేశం నాయకులు బచ్చు శేఖర్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రారంభించరు.. త్రాగునీరు ఇవ్వరు!

### రూ.98.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం.. పూర్తయినా ప్రారంభానికి నోచుకోని వాటర్ ట్యాంక్

ఐ. పోలవరం, ఆగస్టు 27 (జియస్‌బి వార్త): ఐ. పోలవరం మండలంలోని ఐ. పోలవరం గ్రామం సాగిరాజువారి వీధిలో నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంక్ పనులు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రూ. 98.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ వాటర్ ట్యాంక్‌కు 2023లో అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ శంకుస్థాపన చేశారు. అనంతరం పనులు కొంతకాలం నిలిచిపోగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయితే ట్యాంక్ నిర్మాణం పూర్తయి కొంతకాలం గడుస్తున్నా ప్రజలకు తాగునీరు అందుబాటులోకి రాకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి, సాగిరాజువారి వీధి ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించాలని స్థానికులు కోరుతున్నారు.





# సినీ కబుర్లు

## మా మధ్య ఈగోలు లేవు.. రంభ ఊర్వశి మేనక హీరోయిన్ల ముచ్చట్లు!




అల్లరి నరేష్ హీరోగా చంద్రమోహన్ చింతాడ దర్శకత్వంలో తెరకెక్కిన సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్ రంభ ఊర్వశి మేనక సెప్టెంబర్ 4న థియేటర్లలోకి రాబోతోంది. హాస్య మూవీస్, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్లపై రూపొందిన ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించిన రాశి సింగ్, విష్ణుప్రియ, ప్రాచీ సింగ్ ుబజుఖుఎఱ.ఓశీఎ కు స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా సినిమా విశేషాలతో పాటు షూటింగ్ సమయంలో జరిగిన ఎన్నో సరదా విషయాలను వాళ్లు పంచుకున్నారు. తన కెరీర్ ప్రయాణం గురించి రాశి సింగ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రీ తనను ఎంతగానో ఆదరించిందని, తెలుగు ప్రేక్షకుల ప్రేమ వల్ల తానొక తెలుగమ్మాయిలా మారిపోయానని చెప్పారు. టైటిల్ లోనే తమ పాత్రల పేర్లు ఉండటం హీరోయిన్లుగా తమకు దక్కిన చాలా పెద్ద విషయమని ఆమె పేర్కొన్నారు. గతంలో ఇదే ప్రొడక్షన్ లో ఒక సినిమా మిస్సయినా, మళ్లీ కాల్ చేసి ఈ చిత్రంలో రంభ క్యారెక్టర్ ఇచ్చినప్పుడు కథ విని ఎంతగానో నచ్చి వెంటనే ఒప్పుకున్నానని రాశి వివరించారు. అల్లరి నరేష్ తో పనిచేసిన అనుభవం గురించి ప్రాచీ సింగ్ మాట్లాడారు. నరేష్ గారు సెట్ లో ఎంతో కూల్ గా ఉంటారని, టేక్ కు ముందు చాలా సైలెంట్ గా తన కుర్చీలో కూర్చుని ఉంటారని చెప్పారు. ఎప్పుడైతే యాక్షన్ అంటారో, వెంటనే తన అనుభవాన్ని పక్కనపెట్టి ఒక కొత్త నటుడిలా ఫుల్ ఎనర్జీతో క్యారెక్టర్ లోకి మారిపోతారని, కట్ చెప్పగానే మళ్లీ ప్రశాంతంగా మారిపోతారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో ఆయన నటించిన నాంది చూసి ఫిదా అయ్యానని, ఇప్పుడు ఆయనతో ఫుల్ ఫన్ సినిమాలో నటించడం చాలా నేర్చుకునేలా చేసిందని అన్నారు. విష్ణుప్రియ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం రావడం వెనుక పూర్వీకుల ఆశీస్సులు ఉన్నాయని నమ్ముతున్నట్లు చెప్పారు. గతంలో టెలివిజన్ లో పని చేస్తున్నప్పుడు పెద్ద దర్శకులు పిలిచి మెచ్చుకునేవారని, కానీ ఎవరూ క్యారెక్టర్లు ఇవ్వలేదని గుర్తుచేసుకున్నారు. పదేళ్ల క్రితం టీవీ షోలో నరేష్ గారు గెస్ట్ గా వచ్చినప్పుడు ఆయన ముందు డాన్స్ చేశానని, ఇప్పుడు ఏకంగా ఆయన పక్కనే సినిమా టైటిల్ సాంగ్ లో డాన్స్ చేయడం ఒక సర్కిల్ లా అనిపించిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఒకే సినిమాలో ముగ్గురు అమ్మాయిలు ఉంటే ఈగోలు వస్తాయనే ప్రచారాన్ని వీళ్లు కొట్టిపారేశారు. అబ్బాయిల మధ్యే ఎక్కువ గొడవలు ఉంటాయని, తమ మధ్య ఎలాంటి సమస్యలు రాలేదని సరదాగా కౌంటర్లు వేశారు. సోషల్ మీడియా ట్రోలింగ్ గురించి స్పందిస్తూ.. రీల్స్ చూసి న్యూస్ ఛానెళ్లు అనవసరమైన డిబేట్లు పెట్టడం కరెక్ట్ కాదని, ప్రజలకు ఉపయోగపడే విషయాలను చూపించాలని విష్ణుప్రియ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. నెగెటివ్ కామెంట్లను పట్టించుకోవడం ఎప్పుడో మానేశామని చెప్పారు. చివరిగా తమ భవిష్యత్తు ప్రణాళికల గురించి చెబుతూ.. పెర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న మంచి పాత్రలు, లేదా అదిరిపోయే డాన్స్ నంబర్స్ చేయడానికే ప్రాధాన్యత ఇస్తామని హీరోయిన్లు తెలిపారు. ఇక అల్లరి నరేష్ మార్క్ ఫన్ తో పాటు అప్సరసల గందరగోళంతో తెరకెక్కిన రంభ ఊర్వశి మేనక సినిమా సెప్టెంబర్ 4న థియేటర్లలోకి వస్తుందని తెలిపారు. అలాగే ప్రేక్షకులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ అని ఈ ముగ్గురు భామలు వివరణ ఇచ్చారు.

## రంగస్థలం కంటే పెద్దగానే..



రామ్ చరణ్, సుకుమార్.. ఇద్దరి కెరీర్ ను మరో లెవెల్ కు తీసుకు వెళ్ళిన సినిమా రంగస్థలమే. 2018లో వచ్చిన ఆ సినిమా ఒక ట్రెండ్ సెట్టర్ లాగా నిలిచిపోయింది. ఇప్పుడు మళ్లీ కలిసి =జ17 చేస్తున్న సమయంలో నిర్మాత రవిశంకర్ రంగస్థలం కంటే ఈ సినిమా మరింత బాగుంటుందని చెప్పేశారు. అంటే సినిమా మొదలవకముందే ఒక పెద్ద టార్గెట్‌ను కూడా ముందుంచేశారు. 3 నిజానికి రంగస్థలం తర్వాత ఈ ఇద్దరి కెరీర్ లెక్క చాలా మారిపోయింది. చరణ్ RRRతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇటీవల పెద్ది కూడా మంచి ఫలితం అందుకుంది. సుకుమార్ మరోవైపు పుష్ప, పుష్ప 2తో తన మార్కెట్‌ను తెలుగు దాటి తీసుకెళ్లాడు. అప్పట్లో రంగస్థలం చేసిన హీరో, దర్శకుడు ఇప్పుడు అదే స్థాయిలో లేరు. అందుకే RC17పై అంచనాలు కూడా 2018 లెక్కలో ఉండవు. పైగా రంగస్థలం తరహా కథనే మళ్లీ చేయడం లేదని ఇప్పటికే నిర్మాత రవిశంకర్ క్లారిటీ ఇచ్చారు. ఈసారి కథ ఇప్పటి కాలంలో నడుస్తుందని గతంలో చెప్పారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్న విషయం ముందే ప్రకటించారు. మిగతా నటీనటులు, కథకు సంబంధించిన వివరాలను త్వరలో అధికారికంగా వెల్లడిస్తామని ఇప్పుడు తెలిపారు. షూటింగ్ కూడా నవంబర్ లో అని కొంతకాలంగా వినిపిస్తోంది. స్క్రిప్ట్ దాదాపు పూర్తయిందని, ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని రిపోర్ట్స్ వచ్చాయి. చరణ్ మణికట్టు సర్జరీ తర్వాత కోలుకుంటున్నాడు. పూర్తిగా ఫిట్ అయిన తర్వాతే షూటింగ్‌కు వెళ్లనున్నాడు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉంది. అయితే రంగస్థలాన్ని మించుతుందని నిర్మాత చెప్పడంతో ఇక పోలిక తప్పదు. అప్పట్లో చిట్టిబాబు పాత్ర, గ్రామం నేపథ్యం, పాటలు, క్లైమాక్స్ అన్నీ బాగా కుదిరాయి. =జ17 పూర్తిగా మరో కథ అయినా చివరకు ప్రేక్షకుడు చూసేది అదే కాంబో నుంచి వస్తున్న రెండో సినిమా అనే లెక్కతోనే. రంగస్థలం తర్వాత ఎనిమిదేళ్లకు చరణ్, సుకుమార్ మళ్లీ కలుస్తున్నారు. మధ్యలో ఇద్దరి మార్కెట్ చాలా పెరిగింది. అందుకే RC17 అంతకుమించిన అంచనాలను ఎంతవరకు అందుకుంటుందన్నదే అసలు లెక్క.

## సంక్రాంతికి 8 కష్టం.. అసలు డ్రాప్ అయ్యేది ఎవరు?



సంక్రాంతి సినిమాల లిస్ట్ ప్రతీసారి పెద్దగానే ఉంటుంది. నాలుగైదు నెలల ముందే డేట్స్ కోసం క్లాష్ స్టార్ట్ అవుతుంది. చివరకు జనవరి వచ్చేసరికి మాత్రం కొన్ని కనిపించవు. 2027కి కూడా ఇప్పుడు ఎనిమిది సినిమాల వరకు లెక్క చెబుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో నాలుగు సినిమాలకు థియేటర్లు సర్దుకోవచ్చు. ఐదు కూడా గత సంక్రాంతికి వచ్చాయి. ఎనిమిది మాత్రం ఒకేసారి నిలబడటం చాలా కష్టం. 2024లో కూడా మొదట ఆరు సినిమాలు సంక్రాంతి రేసులో ఉన్నాయి. గుంటూరు కారం, హను మాన్, సైంధవ్, నా సామిరంగ చివరకు వచ్చాయి. ఫ్యామిలీ స్టార్ షూటింగ్ ఆలస్యం కావడంతో ముందే తప్పుకుంది. ఈగల్ పూర్తిగా రెడీగా ఉన్నా థియేటర్ల సమస్య రాకుండా ఫిబ్రవరికి వెళ్లింది. అంటే సంక్రాంతి నుంచి సినిమా తప్పుకోవడానికి పని పూర్తికాకపోవడం ఒక్కటే కారణం కాదు. మంచి డేట్ కోసం ఒకరు వెనక్కి తగ్గిన సందర్భం కూడా ఉంది. ఓ క్లారిటీతో ఉన్న సినిమాలు.. ఈసారి మాత్రం జనవరి 12 విడుదల విషయంలో అనిల్ రావిపూడి వెనక్కి వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. రిలీజ్ డేట్‌నే టైటిల్‌గా పెట్టేశాడు. అదే రోజు సాయిదుర్గా తేజ్ సంబరాల ఏటిగట్టు కూడా డేట్ వేసుకుంది. ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. జనవరి 8న మహాకాళి వస్తోంది. ఇప్పటికే 125 రోజుల షూటింగ్ పూర్తి చేసి చివరి దశ పనుల్లో ఉంది. చిరంజీవి కాకా కూడా జనవరి 13ని అధికారికంగా లాక్ చేసింది. ప్రస్తుతం చూస్తే ఈ నాలుగు సినిమాలే సంక్రాంతి దగ్గరకు ఎక్కువ క్లారిటీతో వెళ్తున్నాయి. ఇంకా పనిలో ఉన్న సినిమాలు మిగతా సినిమాల దగ్గర ఇంకా పని ఉంది. శర్వానంద్ జార్జ్ క్రిష్ ఆగస్టులోనే మొదలైంది. జనవరి 14 డేట్ ప్రకటించినా నాలుగు నెలల్లో షూటింగ్, మిగతా పనులు పూర్తి చేయాలి. రవితేజ, హసిత్ గోలి సినిమా పరిస్థితి కూడా అలాంటిదే. ప్రాజెక్ట్‌ను ఇప్పుడే ప్రకటించి జనవరి 14 డేట్ పెట్టారు. సినిమా ఇంకా మొదటి దశలోనే ఉంది. దిల్ రాజు నిర్మాణం కాబట్టి వేగంగా పూర్తి చేసే అవకాశం ఉన్నా, ఇప్పుడే పక్కా అని చెప్పడం తొందరే. డౌట్ లో ఉన్న సినిమాలు నాగార్జున కింగ్ 100ను కూడా సంక్రాంతి లెక్కలో వేస్తున్నారు. కానీ నాగ్ స్వయంగా సినిమా 65 శాతం పూర్తయిందని, ఈ ఏడాది చివర్లోనే రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాడు. అది జరిగితే సంక్రాంతి రేసులో ఈ పేరు ఉండదు. రజినీ ధర్మన్ షూటింగ్ అక్టోబర్‌లో పూర్తి చేయాలని అశ్వత్ మారిముత్తు చెబుతున్నాడు. అయితే పొంగల్ రిలీజ్‌ను ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అందుకే పక్కగా సంక్రాంతికి ఎనిమిదే ఉంటాయని అనుకోవడం కష్టం. పనులు ఆలస్యమైతే జార్జ్ క్రిష్, రవితేజ సినిమా లాంటి వాటికి డేట్ మార్చాల్సి రావచ్చు. కింగ్ 100 ముందే డిసెంబర్‌కు వెళ్లొచ్చు. ధర్మన్ అసలు సంక్రాంతిని ఎంచుకుంటుందా అన్నది ఇంకా తేలలేదు. 2024లో ఈగిల్ చేసినట్టే ఎవరో ఒకరు మంచి సోలో డేట్ కోసం వెనక్కి వెళ్లినా ఆశ్చర్యం లేదు. చివరకు ఈ ఎనిమిదిలో నాలుగు లేదా ఐదు సినిమాలు మిగిలితేనే సంక్రాంతి లెక్క కాస్త సెట్ అవుతుంది.

## ఇరుముడితో ఓవర్ నైట్ స్టార్ స్టేటస్.. బేబీ నక్షత్ర తొలి రెమ్యునరేషన్ ఎంతంటే?



టాలెంట్ ఉండి.. ఆ టాలెంట్ కు తగ్గట్టుగా మంచి పాత్ర పడిందంటే.. ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీస్ అయిపోవచ్చు అని ఇప్పటికే ఎంతోమంది నిరూపిస్తున్నారు. అయితే ఈ విషయం అటు చిన్నారులకు కూడా వర్తిస్తుంది అనే చెప్పాలి. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఎంతోమంది చిన్నారులున్నా ...అందులో ప్రత్యేకించి కొంతమంది.. సినిమాలకు ఊపిరి పోస్తూ ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీలు అయిపోతున్నారు. రీసెంట్ కాలంలో అలా వచ్చిన చిన్నారుల్లో మొన్నటికి మొన్న రేవంత్ అలియాస్ బుల్లి రాజు ఎలా అయితే పేరు దక్కించుకున్నారో.. ఇప్పుడు మణెమ్మ పాత్రలో అందరి దృష్టిని ఆకట్టుకుంది బేబీ నక్షత్ర. ఇరుముడి సినిమాలో రవితేజకి కూతురు పాత్రలో నటించింది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రవితేజ హీరోగా, ప్రియా భవాని శంకర్ హీరోయిన్ గా వచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీగా వచ్చిన ఇరుముడి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రవితేజ కూతురిగా నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. పైగా ఈ చిన్నారి మలయాళం అయినప్పటికీ ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లలో తెలుగు మాట్లాడి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా బేబీ నక్షత్ర పేరు వినిపిస్తుండడంతో నక్షత్రకి ఇరుముడి సినిమాలో ఎంత రెమ్యూనరేషన్ లభించింది అనే విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఇన్‌స్టాగ్రామ్ లో రీల్స్ చేస్తూ పాపులారిటీ సంపాదించుకున్న నక్షత్రను చూసి ఇరుముడి సినిమాలో అవకాశం కోసం నక్షత్ర తల్లిని సంప్రదించగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ..ఇందులో ఆ పాపకు ఈ పాత్ర ఇచ్చినట్లు స్వయంగా నక్షత్ర చెప్పుకొచ్చింది. ఇకపోతే ఇప్పుడు తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ..ఈ సినిమాలో సోల్ లాంటి పాత్ర పోషించిన నక్షత్ర.. ఆ పాత్రకు తగ్గట్టుగానే సుమారుగా రూ.10 లక్షల వరకు పారితోషకం తీసుకున్నట్లు సమాచారం. మొదటి సినిమాతోనే ఈ రేంజ్ నటన కనబరిచి అంతే స్థాయిలో రెమ్యూనరేషన్ తీసుకొని అందరిని ఆశ్చర్యపరిచింది నక్షత్ర. ఇకపోతే ఈ సినిమాలో తన అద్భుతమైన నటనతో మెప్పించిన నేపథ్యంలో.. ఈ చిన్నారికి వరుసగా సినిమాలలో అవకాశాలు వస్తున్నట్లు సమాచారం. అంతేకాదు ఇరుముడి సినిమా నిర్మాతలలో ఒకరైన రవిశంకర్ కూడా భవిష్యత్తులో నక్షత్రకి హీరోయిన్ గా అవ్వాలనే ఆలోచన ఉంటే కచ్చితంగా తమ బ్యానర్ ద్వారానే ఆమెను హీరోయిన్ ను చేస్తామని రవిశంకర్ ఇటీవల ఇరుముడి బ్లాక్ బస్టర్ ప్రెస్ మీట్ లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం నక్షత్ర ఒకవైపు వరుస అవకాశాలు అందుకుంటూ.. మరొకవైపు అంతే స్థాయిలో రెమ్యూనరేషన్ తీసుకుంటూ అందరిని ఆశ్చర్య పరుస్తోంది.

## మన హీరోల తొలి రూ.100 కోట్ల సినిమా ఏది?




ఈమధ్య రూ.100 కోట్ల గ్రాస్ అంటే తెలుగు సినిమాకు చాలా కామన్. ఇప్పుడు స్టార్ హీరోల సినిమాలు తొలి రోజు నుంచే ఆ మార్క్ వైపు పరుగులు పెడుతున్నాయి. కానీ మన స్టార్ హీరోలు కెరీర్‌లో మొదటిసారి రూ.100 కోట్ల సినిమా ఎప్పుడు చూశారో చూస్తే ఒక్కొక్కరిది ఒక్కో లెక్క. కొందరికి రెండు మూడు సినిమాల్లోనే ఆ అవకాశం వస్తే, సీనియర్ హీరోలకు మాత్రం వందకు పైగా సినిమాలు చేసిన తర్వాత వచ్చింది. తెలుగు సినిమాల్లో రూ.100 కోట్ల మార్క్‌ను చాలా ముందుగానే అందుకున్న హీరో రామ్ చరణ్. మగధీర ఆయనకు రెండో సినిమా మాత్రమే. 2009లోనే రాజమౌళి ఈ సినిమాను అప్పటి తెలుగు సినిమా మార్కెట్‌కు చాలా పెద్ద స్థాయికి తీసుకెళ్లాడు. ఆ తర్వాత మహేష్ బాబుకు దూకుడుతో తొలి రూ.100 కోట్ల సినిమా వచ్చింది. పవన్ కళ్యాణ్‌కు గబ్బర్ సింగ్ ఆ మార్క్ అందించింది. అల్లు అర్జున్‌కు రేసుగుర్రంతో తొలి రూ.100 కోట్ల గ్రాసర్ వచ్చింది. ప్రభాస్ కెరీర్‌లో ఆ రికార్డు బాహుబలి ది బిగినింగ్‌తో నమోదైంది. ఎన్టీఆర్‌కు జనతా గ్యారేజ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఈ ముగ్గురి తర్వాత మార్కెట్ మరింత పెరగడంతో రూ.100 కోట్ల క్లబ్ స్టార్ సినిమాలకు కొత్త టార్గెట్‌గా మారిపోయింది. సీనియర్ హీరోల పరిస్థితి మాత్రం వేరు. చిరంజీవి కెరీర్‌లో ఎన్నో ఇండస్ట్రీ హిట్స్ ఉన్నా, ఆయన కాలంలో రూ.100 కోట్ల మార్కెట్ లేదు. రీఎంట్రీ సినిమా ఖైదీ నంబర్ 150తోనే ఆ నంబర్ వచ్చింది. బాలకృష్ణకు అఖండ తొలి రూ.100 కోట్ల సినిమా. వెంకటేష్‌కు ఎఫ్2తో ఆ మార్క్ దక్కింది. నాగార్జునకు సోలోగా రాలేదు కానీ ధనుష్ తో చేసిన మల్టీస్టారర్ కుబేరాతో తొలి రూ.100 కోట్ల గ్రాసర్ వచ్చింది. మన హీరోల తొలి రూ.100 కోట్ల సినిమాలు రామ్ చరణ్: మగధీర, 2వ సినిమా అల్లు అర్జున్: రేసుగుర్రం, 13వ సినిమా మహేష్ బాబు: దూకుడు, 16వ సినిమా పవన్ కళ్యాణ్: గబ్బర్ సింగ్, 17వ సినిమా ప్రభాస్: బాహుబలి ది బిగినింగ్, 17వ సినిమా ఎన్టీఆర్: జనతా గ్యారేజ్, 26వ సినిమా రవితేజ: ధమాకా, 69వ సినిమా వెంకటేష్: ఎఫ్2, 72వ సినిమా బాలకృష్ణ: అఖండ, 106వ సినిమా చిరంజీవి: ఖైదీ నంబర్ 150, 150వ సినిమా నాగార్జున: కుబేరా, 100వ సినిమా మల్టీస్టారర్ ఘాశ్రీంశీ =ఘుం - రంగస్థలం కంటే పెద్దగానే.. ఇందులో రామ్ చరణ్ లెక్క మాత్రం చాలా ముందుంది. రెండో సినిమాతోనే రూ.100 కోట్ల మార్క్ అందుకున్నాడు. మరోవైపు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ లాంటి హీరోలకు సినిమా సంఖ్య ఎక్కువగా కనిపించడం వాళ్ల మార్కెట్ తక్కువ అన్న అర్థం కాదు. వాళ్ల కెరీర్ పీక్‌లో ఉన్న సమయంలో తెలుగు సినిమా మొత్తం మార్కెట్ ఇప్పటిలా లేదు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాన్ ఇండియా రిలీజ్‌లు, పెరిగిన టికెట్ ధరలు, విదేశీ మార్కెట్ కలిసి రూ.100 కోట్ల నంబర్‌ను చాలా వేగంగా అందుకునే పరిస్థితి తీసుకొచ్చాయి. ఒకప్పుడు మొత్తం రన్‌లో రూ.100 కోట్లు అంటే పెద్ద రికార్డు. ఇప్పుడు కొన్ని సినిమాలకు అదే నంబర్ తొలి రోజు టార్గెట్‌గా మారింది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Revanth Reddy Inspects Miralam Cheruvu Development Works



Hyderabad: Chief Minister A Revanth Reddy made a surprise visit to Miralam Cheruvu here on Thursday. He inspected the ongoing development works around the lake. The State government is constructing a suspension bridge over Miralam Cheruvu. The works are being carried out under the aegis of the Musi Riverfront Development Corporation Limited.

## Veteran Telugu Actor-Producer GV Narayana Rao Passes Away



Hyderabad: Veteran actor-producer Gullepalli Venkata Narayana Rao ( GV Narayana Rao) passed away at the age of 73 in Hyderabad, reportedly due to prolonged health complications. The senior actor, who had been battling health issues for some time, breathed his last on Wednesday evening. Born in 1953 in Guntakal, GV Narayana Rao came from a family deeply rooted in the film industry. He was the son of distributor G. Prasad Rao of Navayuga Studios in Hyderabad and the Managing Director of Sarathi Studios.

He spent his early life in Guntakal. From a young age, he developed an interest in arts and received training in various art forms. He learned Bharatanatyam under Gidugu Visalakshi, Kuchipudi under Nataraja Ramakrishna, and acting under A.R. Krishna. During his student days, he acted in plays like 'Mohammad Bin Tughlaq', 'Prataparudriyam', and 'Manchu Tera'. During that time, prominent personalities like Kota Srinivasa Rao, Nuthan Prasad, and Devadas Kanakala were his theatre colleagues.

He later went on to complete a Diploma in Theatre Arts from Natya Vidyalaya, Hyderabad in 1973, before joining the very first batch of the Madras Film Institute that same year, where he formed a close friendship with Rajinikanth, who went on to become a superstar in Tamil films and complete another Diploma in Film Acting in 1975. Narayana Rao made his film debut in K. Balachander's Anthuleni Katha (1976), a performance that earned him the Nandi Award for Best Supporting Actor at the early stage of his career. He soon rose to leading roles, most notably as the lead in Dadasaheb Phalke Awardee Mrinal Sen's acclaimed Oka Oori Katha in 1977. He acted as a hero in films like Chilakamma Cheppindi, Oorukichchina Maata, and Muthyala Pallaki, and acted in over 100 films across his career before gradually transitioning into character and supporting roles.

His versatility extended well beyond the big screen. Narayana Rao appeared in more than 100 films and TV serials, including the popular Pasupu Kumkuma and featured in around 50 television serials on Doordarshan, ETV, and Gemini TV. His work on the Doordarshan serial Mallitellavarindhi won him the Best Actor Nandi Award in 1988. He also stepped into production, co-producing the telefilm Andhra Vaibhavam with veteran producer Dr. D. Ramanaidu, a project screened at TANA in the United States and honoured with several Nandi Awards from the Andhra Pradesh government. He was also passionate about cooking and anchored a cooking show called Babai Hotel on ETV.

Narayana Rao shared a long and memorable association with Megastar Chiranjeevi, who was also his batchmate at the film institute, co-starring with him in films like Gang Leader, Hitler, and Chattaniki Kallu Levu. He later moved into production himself, and produced Devanthakudu and Yamudiki Mogudu with Chiranjeevi in the lead, the latter of which he went on to remake in Tamil, reuniting with his old MFI batchmate Rajinikanth in the lead role. Both the films were super hits and established him as a producer. He also produced Intikoka Rydramma and Pelli Neeku Subham Naaku. G. V. Narayana Rao's last production was the upcoming Telugu movie Alochana, directed by Surender Chaacha, which features him, Narsimha Raju, Prasadbabu, Rajan Hari in the lead roles. News of his passing has sent shockwaves through the Telugu film fraternity, with the Movie Artists Association (MAA) and several industry figures expressing deep condolences. GV Narayana Rao is survived by his family and a legacy spanning nearly five decades across Telugu cinema and television. In a recent interview, he revealed that he married his sister's daughter and has two children and two grandchildren. His son Avinash is a businessman, and his daughter is a pharmacist and is settled in London. GV Narayana Rao's mortal remains have been kept at the Mahaprasthanam mortuary in Film Nagar. Family members said that the last rites will be performed after his son Avinash, his daughter Lalitha Yamini, and his son-in-law arrive in Hyderabad.

## Two Odisha Tourists Missing After Nepal Flash Floods



Bhubaneswar, Aug. 27: Two tourists from Odisha's Khordha district are reportedly among the Indian nationals missing after devastating flash floods struck Nepal on Wednesday. The missing persons have been identified as Sandeep Mahapatra and his wife, Sidharthi Kumari Sahu. The development comes amid reports that around 133 Indian tourists went missing following the disaster in Nepal. The Odisha government has activated a 24x7 control room at Odisha Niwas in New Delhi to provide assistance to people from the state affected by the calamity.

According to Pritish Panda, Officer on Special Duty (OSD) of the Odisha Paribar Directorate, details are being compiled based on calls received on the helpline numbers issued by the state government. "After the helpline numbers were issued, we received information that two persons from Khordha district, who had travelled to Nepal, were reportedly missing. We are in constant touch with their family members and collecting details to share them with the Indian Embassy," Panda said.

Relatives seeking information about Odias stranded or missing in Nepal can contact the helpline numbers — +977 9851316807 and +977 9709107500. Authorities are making efforts to verify the details of the missing tourists and ascertain their whereabouts. The flash floods, triggered by rising water levels following a glacial collapse, have caused extensive damage in several parts of Nepal, disrupting normal life and affecting thousands of residents and tourists.

Dr Subhransu Bhusan Ray, former Deputy Director General of the Geological Survey of India, described the incident as "very unfortunate" and said the scale of destruction was severe. "More than 400 people are untraceable. The Bhote Koshi River carried huge volumes of mud and debris with tremendous force, causing widespread devastation. Eleven power plants, 25 satellite towers and 19 bridges have been completely washed away," Ray said. With the number of missing Indian tourists reportedly rising, rescue and relief agencies are continuing efforts to trace those unaccounted for. Further details on the status of the two tourists from Khordha are awaited.

# India Sends 10 Tonnes of Relief, Medicines To Flood-Hit Nepal



New Delhi: India has dispatched 10 tonnes of Humanitarian Assistance and Disaster Relief (HADR) along with essential medicines to support Nepal, which is dealing with devastating floods. In a post on X, External Affairs Minister S Jaishankar said India stands with Nepal and its people in meeting the challenge."Dispatched 10 tonnes of HADR assistance and essential medicines to support Nepal's response to the devastating floods. Our thoughts are with the bereaved families and all those affected. In face of this challenge, India stands with Nepal and its people," he said.

The C130J deployed by the Indian Air Force for the relief efforts is carrying 10 tons of relief material to Nepal. This includes emergency items such as temporary shelters, blankets, hygiene kits, solar lamps, and medicines. Prime Minister Narendra Modi earlier spoke with Nepal Prime Minister Balendra Shah and conveyed condolences over the loss of lives due to floods in the Himalayan nation and said India is ready to provide all possible humanitarian assistance. He said India stands firmly in solidarity with its "sisters and brothers in Nepal" during this difficult time. The Prime Minister said teams from both countries are coordinating closely in the rescue and relief efforts."Spoke to Prime Minister Balendra Shah and conveyed condolences on the loss of lives due to the floods in Nepal. The people of India stand in solidarity with their sisters and brothers in Nepal at this difficult time. India is ready to provide all possible humanitarian assistance to Nepal. Our teams are coordinating closely on rescue and relief efforts," PM Modi said in a post on X.The Embassy of India in Beijing said in a post on X that it is in close touch with local authorities to assist affected Indian nationals, releasing ground contact points alongside helpline channels via the embassies in Beijing and Kathmandu."In view of the recent flash-flood in the border areas in the Tibet Autonomous Region, People's Republic of China, Indian nationals stranded in the vicinity can seek assistance from the following contact points: i) Chinese officials on the ground: 0086 139 8999 0012 ii) Embassy of India, Beijing: 0086 185 1428 4905 (can also contacted through WhatsApp) iii) Embassy of India, Kathmandu: +977 985 131 6807, +977 970 910 7500 (Both numbers can also be contacted through WhatsApp) The Embassy in Beijing is in close touch with local authorities to assist affected Indian nationals. Please follow all official advisories issued by local authorities," the post said. The US Bureau of South and Central Asian Affairs issued urgent coordination channels for Americans impacted by the Rasuwa flooding, directing citizens to local search-and-rescue lines and enrollment programs. "US citizens who need urgent assistance related to the Rasuwa flooding should call the U.S. Embassy at +977-1-423-4000. For local search-and-rescue assistance, call Nepal's disaster hotline at 1234. U.S. citizens in Nepal should enroll in or update their information in the Smart Traveler Enrollment Program at http://travel.state.gov.," the Bureau wrote on X. At least 72 people have been confirmed dead and dozens are still missing following a devastating flash flood that swept through Rasuwa and neighbouring districts, according to The Kathmandu Post. Several hundred people are reported missing.

# Hindu American Foundation Issues Security Alert Ahead of Bhagwat's NYC Event



New York [US], August 27 (ANI): Ahead of Rashtriya Swayamsevak Sangh (RSS) chief Mohan Bhagwat's upcoming 'Universal Oneness Celebration' at Madison Square Garden in New York City, the Hindu American Foundation (HAF) has issued an official community security advisory. The security advisory was issued by the American non-profit advocacy and educational organisation, founded in 2003 and based in Washington, DC, which focuses on representing the interests of the Hindu American community.

Taking to X, the foundation urged attendees to remain vigilant and aware of their surroundings and called for civil interactions during the event. "COMMUNITY ADVISORY ALERT! HAF is issuing this security alert in advance of the Universal Oneness Celebration at Madison Square Garden in New York City. Stay vigilant, remain situationally aware, and keep interactions civil," the foundation said. HAF said activists targeting Hindu Americans had attempted to disrupt and cancel the celebration. It urged New York City Mayor Zohran Mamdani to uphold his duty to protect all New Yorkers, including event attendees, and ensure their safety and civil rights.

The security advisory comes as preparations are being finalised for the major gathering centred on cultural unity and community engagement. However, the programme has drawn public scrutiny and opposition from various advocacy groups. In response, HAF has pressed local authorities to ensure adequate security and safeguard the safety and civil rights of attendees. Adding to the controversy surrounding Bhagwat's visit, the United States Commission on International Religious Freedom (USCIRF) released a statement on Wednesday alleging that religious freedom was deteriorating in India and calling for possible sanctions against the RSS.

The commission urged the US government to consider targeted sanctions against RSS members and Indian officials it said were complicit in religious freedom violations. It also called for revoking Bhagwat's US visa and making him ineligible for future entry. USCIRF Vice Chair Cece Heil said the US government had an opportunity to hold India accountable and signal its support for religious freedom. The Ministry of External Affairs (MEA) had earlier strongly condemned USCIRF's call to bar meetings involving the RSS chief during an August 21 briefing, dismissing the commission as biased and lacking credibility.

MEA spokesperson Randhir Jaiswal said the institution had made incorrect and provocative statements about India for years and should be ignored because of its alleged agenda and lack of credibility. Meanwhile, US singer and actress Mary Millben criticised detractors, including New York City Mayor Zohran Mamdani, for opposing the upcoming gathering featuring Bhagwat. The RSS functions as the ideological parent organisation of India's ruling Bharatiya Janata Party (BJP). Millben argued that the opposition to the Madison Square Garden event was linked to criticism of Prime Minister Narendra Modi and the BJP. Millben said the event would proceed because Madison Square Garden was a private venue and suggested that opponents could organise and fund their own rally. She also welcomed the event's "Oneness" theme and said she hoped it would include meaningful dialogue on religious freedom in India. Millben's comments followed remarks by Mayor Mamdani on Tuesday that he did not support the planned Madison Square Garden event where Bhagwat is scheduled to address members of the Indian diaspora. However, Mamdani clarified that municipal authorities may lack the legal authority to cancel the event, describing it as a private gathering scheduled for August 29. During a press conference, Mamdani said, "I don't support the rally, but I don't know if the city has any jurisdiction on cancelling a private event." The Mayor also referred to his Indian-American heritage, noting that his mother's family remains in India. Mamdani said his family had presented India to him as a pluralistic and secular republic where every person belonged. He said he was deeply opposed to what he described as the rise of an exclusionary movement. The political debate comes amid Bhagwat's arrival in New York on Tuesday for the first leg of his three-nation global outreach tour covering the United States, Canada and the United Kingdom. The tour has been organised at the invitation of overseas local groups as part of the RSS's centenary year celebrations. RSS Akhil Bharatiya Prachar Pramukh Sunil Ambekar said on Wednesday that the 'Universal Oneness Celebration' would be an interfaith gathering where Bhagwat would interact with a diverse, multicultural and multi-faith audience. Ambekar said the event had been organised in the spirit of open dialogue and mutual respect and would reflect the inclusive nature of the Bharatiya ethos. In a post on X, Ambekar described the gathering as an interfaith event intended to promote understanding and shared purpose globally. Organised by the American Hindus for Engagement and Dialogue (AHEAD) forum, Bhagwat's address at Madison Square Garden on Saturday will coincide with the traditional observance of the Hindu festival Raksha Bandhan. The programme is expected to feature cultural performances and addresses by faith-based speakers, with the event carrying a broader message focused on unity, civic duty and global harmony.

# జేఎన్టీయూకే లో 18వ ఫిజికల్ ఎడ్యుకేషన్

## పర్సనల్ జనరల్ బాడీ సమీక్ష




కాకినాడ, (జీఎస్ బి వార్త ) : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జేఎన్టీయూకే)లో 18వ ఫిజికల్ ఎడ్యుకేషన్ పర్సనల్ జనరల్ బాడీ మీటింగ్ ఆగస్టు 27న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం వంటి సుగుణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా పర్సనాలిటీ డెవలప్మెంట్కు కూడా ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో (మెంటల్ స్ట్రెస్ రిలీఫ్ ), ఏకాగ్రతను పెంపొందించడంలో మరియు సానుకూల దృక్పథాన్ని అభివృద్ధి చేయడంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అంతేకాకుండా, విద్యార్థులను డ్రగ్స్ మరియు ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉంచడంలో క్రీడలు సమర్థవంతమైన సాధనంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.

# ఉప్పాడ చోరీలలో దొంగ అరెస్ట్



యు కొత్తపల్లి ఆగస్టు 27(జి ఎస్ బి వార్త )ఉప్పాడలో ఇటీవల జరిగిన వరుస దొంగతనాల కేసులలో నిందితుడిని అరెస్టుచేసినట్లు పిఠాపురం సిఐశ్రీనివాస్ తెలియచేసారు తెలియజేసారు గురువారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా అధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు కొత్తపల్లి పోలుసులు ఎంతో శాఖ సక్యంగ చీరాల కు చెందిన గంగిరి అశోక్ ను అరెస్టు చేశారు అన్నారు ఉప్పాడ కేంద్రంలోని ఒక దుకాణంలో పైకప్పు షీట్లను తొలగించి, నగదు, మొబైల్ ఫోన్లు మరియు వస్తువులను దొంగిలించాడని,ఉప్పాడ డెయిరీ మార్కెట్ మరియు అమీనాబాద్లోని సమీప దుకాణాలలో కూడా ఇలాంటి దొంగతనాలు జరిగగా భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) లోని సెక్షన్లు 303(4) మరియు 305(ఎ ) 110/2026కేసు నవెూదు చేయబడిందన్నారు.నిందితుడు బాపట్ల జిల్లా చీరాల మండలం అడ్డవిపాలెం గ్రామంలో నివాసం ఉంటున్న అన్నారావు కుమారుడు గంగరి అశోక్ (20)నుండి బంగారు గొలుసు, చెవిపోగులు మరియు మొబైల్ ఫోన్లు (సెల్కాన్, రిలేమ్, మోటరోలా) తదితర వత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నిందితుడిపై చీరాల రూరల్, కొవ్వూరు టౌన్, రాజమండ్రి, యు.కొత్తపల్లి, తొండంగి, తిరుచానూరు, ధవళేశ్వరం, తణుకు సహా పలు పోలీస్ స్టేషన్లలోగతంలో నిందితుడిపై 13 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని నిందితున్ని కోర్టుకు తరలించనునట్లు తెలియజేశారు ఈ సమావేశంలో కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే నెల 4 న రత్నగిరిపై సామూహిక వరలక్ష్మిదేవి వ్రతాలు




అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 27. : కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 4 తేదీన శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉచిత సామూహిక వరలక్ష్మీ దేవి వ్రతాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థానం అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.సత్యదేవుని నిత్య కళ్యాణ మండపంలో ఉదయం 7.30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, వరలక్ష్మీదేవి వ్రతాలు ఆచరించే మహిళా భక్తులంతా తమ వెంట కొబ్బరికాయలు, అరటిపండ్లు విడి పువ్వులు తెచ్చుకోవాలని, మిగతా పూజా సామాగ్రి, వరలక్ష్మీదేవి రాగిరూపు దేవస్థానం అందజేస్తుందన్నారు.అధిక సంఖ్యలో మహిళా భక్తులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఈసందర్బంగా విజ్ఞప్తి చేసారు.

# సమాజ సేవలో సిబిఎం విద్యా సంస్థల పాత్ర ప్రశంసనీయం :డిఐఇఒ రాంబాబు

కాకినాడ (జీఎస్ బి వార్త) : కాకినాడలోని ప్రముఖ సీబీఎం జూనియర్ కాలేజ్ ఫర్ ఉమెన్ను కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు,విద్యార్థినులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఐఇఒ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ... పూర్వకాలం నుండి సీబీఎం కళాశాల అత్యున్నత విద్యా ప్రమాణాలను అందిస్తూ వస్తోందని కొనియాడారు.ఈ కళాశాలలో చదువుకున్న అనేక మంది విద్యార్థులు విద్యావంతులై నేడు సమాజంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించారని తెలిపారు. కాకినాడలోని అత్యున్నతమైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఈ కళాశాలలో సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ తరపున కళాశాల అభివృద్ధికి ఏవిధమైన సహకారం కావాలన్నా పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల కరస్పాండెంట్, సిబిసిఎన్సి భారత్ బిషప్ డాక్టర్ ఎం. రత్న కుమార్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా 245 పాఠశాలలు, 78 కళాశాలలు మరియు 8 ఆసుపత్రుల ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి వి.వి. గిరి వంటి మహనీయులు తమ సీబీఎం సంస్థలోనే విద్యాభ్యాసం చేశారని, నేడు అనేక ఉన్నత పదవుల్లో ఉన్న ప్రముఖులు కూడా ఈ కళాశాల పూర్వ విద్యార్థులేనని గర్వంగా వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపల్ క్రాంతి రేఖ మాట్లాడుతూ తమ కళాశాల ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. అత్యున్నత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడూతూ ఈ కళాశాలలో చదువుకోవడం ద్వారా తాము సాధించిన ప్రగతిని, నేర్చుకున్న విషయాలను ముఖ్య అతిథి డాక్టర్ రాంబాబుతో పంచుకున్నారు. అనంతరం కాకినాడ జిల్లా డిఐఇఒ ఇడాక్టర్ రాంబాబు ని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.





# పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే కఠిన చర్యలు

## కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్. రమేష్

కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కాకినాడ ట్రాఫిక్–1 సీఐ ఎన్. రమేష్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా గురువారం నగరంలో ఆటోలపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతా నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు. పెద్దలను (3o1) నిబంధన ప్రకారం మాత్రమే తీసుకెళ్లాలి. పాఠశాల విద్యార్థుల విషయంలో గరిష్టంగా (6o1) కంటే ఎక్కువ మందిని ఎక్కించరాదు.?డ్రైవర్ సీటు నిబంధన: డ్రైవర్ సీటుకు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం చట్టరీత్యా నేరం. డ్రైవర్ కుడివైపు భాగాన్ని ఎల్లప్పుడూ మూసి (క్లోజ్ చేసి) ఉంచాలి. వాహనానికి ఇరువైపులా తప్పనిసరిగా రియర్ వ్యూ మిర్రర్లు ఉండాలి. మితిమీరిన వేగంతో వెళ్లినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో టీఎస్ఐ పి. కిషోర్ కుమార్, ఇతర ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అతడే ఒక ధైర్యం ఖాకీ చొక్కా రోడ్డుపై నిలబడితే... ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం పోలీసు



కాకినాడ, (జీఎస్ బి వార్త ) : రోడ్డుపై ఖాకీ చొక్కా కనిపిస్తే... అది కేవలం ఒక పోలీసు అధికారి కాదు -- ఒక భరోసా. ఆపదలో ఉన్నవారికి కనిపించే ఆపన్న హస్తం. భయంతో నిలిచిపోయిన వారికి కనిపించే ధైర్యం. అనుకోని ప్రమాదంలో చిక్కుకున్న వారికి కనిపించే రక్షణ కవచం. ప్రజలకు పోలీసు వ్యవస్థ మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. నిత్యం ప్రధాన రహదారులు, కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, విద్యాసంస్థలు, మహిళలు మరియు చిన్నారులు సంచరించే ప్రాంతాల్లో పోలీసులు విధులు నిర్వహిస్తూ ప్రజలకు భద్రతా భావాన్ని కల్పిస్తున్నారు. రోడ్డుపై విధుల్లో ఉన్న పోలీసును చూసినప్పుడు మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరింత ధైర్యంగా తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. అదే సమయంలో ఎక్కడైనా అనుకోని ఆపద ఎదురైతే... మార్గమధ్యంలో కనిపించే ఖాకీ చొక్కా వారికి "మేమున్నాం" అనే నమ్మకాన్ని కలిగిస్తోంది.

ఒక పోలీసు అక్కడ ఉండటం... ఒక మహిళకు ధైర్యం.

ఒక చిన్నారికి రక్షణ. ఒక వృద్ధుడికి ఆసరా.

ఒక ప్రయాణికుడికి భరోసా. నేరస్తులకు సింహస్వప్నం

విజిబుల్ పోలీసింగ్ కేవలం నేరాలను అరికట్టేందుకు మాత్రమే కాదు... ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు, మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా ప్రయాణించే వాతావరణాన్ని కల్పించేందుకు కూడా ఉపయోగపడుతోంది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎటువంటి ఇబ్బందికి గురైనా సమీపంలోని పోలీసులను సంప్రదించవచ్చని కాకినాడ జిల్లా పోలీసులు సూచిస్తున్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఖాకీ అంటే కేవలం యూనిఫాం కాదు... "మీకు మేమున్నాం" అనే భరోసా. ప్రజల భద్రత కోసం నిత్యం అప్రమత్తంగా ఉంటూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే కాకినాడ జిల్లా పోలీసుల లక్ష్యం.

# ఎమ్మెల్యే చే ఇంటింటా తెలుగుదేశం...



సామర్లకోట, ఆగస్టు 27, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో సామర్లకోట పట్టణంలోని 135వ బూత్ పరిధిలో ఇంటింటా తెలుగుదేశ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చినరాజప్ప పాల్గొని వార్డులో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ బడుగు శ్రీకాంత్, నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ బాబు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్ చిన్ని 135 బూత్ ఇంచార్జ్ సైపుల్ల ఖురేషి, బూత్ కో ఇంచార్జ్ సుఖపట్ల మారి బాబు, శెట్టి బత్తుల దుర్గారావు, సుఖపట్ల బాబ్జి, తదితరులు పాల్గొనగా 135 బూత్ స్థాయి లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపించారు. ఇంకా కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# జంభూపట్నంలో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశం..



కోరుకొండ ఆగస్టు 27 (జి ఎస్ బి వార్త) కోరుకొండ మండలం జంభూపట్నం గ్రామంలో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ నాలుగవ వార్షిక సమావేశం గురువారం రెవరెండ్ మట్టాడి లాజరస్ ప్రార్థనా మందిరం నందు జరిగినది. ఈ సందర్భంగా రెవరెండ్ చిర్ర ప్రసాద్, రెవరెండ్ ఆర్. రాజ్ కుమార్, బిషప్ నక్క ఆనంద్ కుమార్, రెవరెండ్ మట్లాడి లాజరస్ తదితరులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరముల క్రితము ఇదే ప్రదేశం నందు యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. ఈ సంస్థ ద్వారా పాస్టర్ల ఐక్యత తో పాటు ప్రజలకు దైవ సందేశం అందించడం కోసం ఉద్దేశించబడినది అని వారు తెలిపారు. అదే విధంగా రాజ్యాంగబద్ధంగా హక్కుల కొరకు ప్రయత్నం చేయడం నాకు సంఘము ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఈ సంఘము దైవ సేవకుల సమస్యల పరిష్కారము హక్కుల కొరకు కృషి చేస్తుందని తెలిపారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ ద్వారా సిక్కులు బౌద్ధులు క్రిస్టియన్లకు కొన్ని పరిమితులు విధించబడగా, తదనాంతర కాలమునందు సిక్కులను, బౌద్ధులను ప్రెసిడెన్షియల్ ఆర్డర్ నుండి మినహాయించి, ఒక్క దళిత క్రైస్తవులకు మాత్రమే పరిమితులు విధించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ మరింత బలోపేతం కావడం నాకు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ సంఘము సీతానగరం కోరుకొండ రాజానగరం రాజమండ్రి రూరల్ నుండి దైవజనులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెవ. పి వి రత్నం రెవ. చిర్రా ప్రసాద్, బిషప్ డా. నక్కా ఆనంద్ కుమార్, రెవ. ఆర్ రాజ్ కుమార్, రెవ. మాట్లాడి లాజరస్ మరియు గౌరవ అధ్యక్షులు, సభ్యులు ఇమ్మానియేల్ వ్యాఖ్య సందేశం అందించగా రాజనగరం సీతానగరం మండలం నుండి ఫెలోషిప్ నాయకులు పాల్గొన్నారు .

# - సీఎం రిలీఫ్ ఫండ్తో రూ.8.67 లక్షల సాయం

## టీడీపీ ప్రమాద బీమా కింద రూ.5 లక్షల చెక్కు

## - లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన టీడీపీ ఇంచార్జి "పిల్లి "



కాకినాడ రూరల్:(జీఎస్ బి వార్త) : ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతున్నాయని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మిసత్యనారాయణ మూర్తి దంపతులు అన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన 15మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పిల్లి దంపతులు చెక్కుల రూపంలో అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు మొత్తం రూ. 8,67,218 విలువైన చెక్కులను వివిధ గ్రామాలలో లబ్ధిదారుల గృహాలకు వెళ్లి పంపిణీ చేశారు.టిప్పర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన చీడిగ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ, టీడీపీ కార్యకర్త చెల్లూరి అన్నవరం కుటుంబానికి పార్టీ తరఫున అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం కింద రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ...అనుకోని అనారోగ్యంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని,అదేవిధంగా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ టీడీపీ బలోపేతానికి కృషి చేస్తున్న కార్యకర్తల సంక్షేమానికి కూడా తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పిల్లి దంపతులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ,అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వివిధ మార్గాల్లో చేయూత అందిస్తోందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ బలపరుస్తోందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడుతున్న కార్యకర్తలు, వారి కుటుంబాల సంక్షేమాన్ని పార్టీ నాయకత్వం ఎప్పటికీ విస్మరించదని పిల్లి దంపతులు అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రమాద బీమా పథకం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం కార్యకర్తల పట్ల పార్టీ నాయకత్వానికి ఉన్న బాధ్యతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.ప్రజలకు చంద్రబాబు ప్రభుత్వం భరోసా.. కార్యకర్తలకు లోకేష్ నాయకత్వం అండ గా నిలుస్తోందని పిల్లి దంపతులు పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావించి అండగా నిలవాలన్న లోకేష్ ఆలోచనకు ప్రమాద బీమా పథకం ప్రతిబింబమని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని, పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని పిల్లి అనంత లక్ష్మి--సత్యనారాయణ మూర్తి దంపతులు తెలిపారు.ప్రజలకు సంక్షేమం.. బాధితులకు చేయూత.. కార్యకర్తలకు భరోసా ఇదే కూటమి ప్రభుత్వ, తెలుగుదేశం పార్టీ సంకల్పమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షరాస్యత సాధనకు అక్షరాంధ్ర కీలకం :

## ఎంపీపీ సత్తిబాబు



సామర్లకోట, ఆగస్టు 27, జి ఎస్ బి వార్త : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో అక్షర ఆంధ్ర కార్యక్రమం ఎంతో కీలకమని సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి అక్షర ఆంధ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ అక్షరాస్యత పెంపొందించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో కాదా హిమ మహేశ్వరి మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వయోజన నిరక్షరాస్యులు చదువు నేర్చుకునేలా కృషి చేయాలని కోరారు. వయోజన విద్య శాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపసంచాలకులు పి శేషుకుమార్ మాట్లాడుతూ వాలంటరీ టీచర్లు ప్రతి అభ్యాసకుడికి 100 గంటలపాటు విద్యను అందించాలని సూచించారు. 2027 మార్చిలో తుది పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే సామర్లకోట మెప్మా కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ స్థాయి అక్షర ఆంధ్ర వాలంటరీ టీచర్ల శిక్షణలోనూ శేషుకుమార్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వయోజన నిరక్షరాస్యులు అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల స్వర్ణ గ్రామ అధికారి నారాయణరావు, పి. రాజేష్, ఆనందబాబు, సూపర్వైజర్ శ్యామలరావు, సి.ఎం.ఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సంజీవని 'ముఖ్యమంత్రి సహాయనిధి ':

## ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

## 35 మంది లబ్ధిదారులకు ?26 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## కాకినాడ సిటీలో ఇప్పటివరకు 6 కోట్ల ఆర్థిక సాయం అందజేత



కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త పేద ప్రజల ఆరోగ్య భరోసాకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా ఉపయోగపడుతోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అండగా నిలుస్తోందని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ సిటీ నియోజకవర్గానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు మంజూరైన ?26 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆపదలో ఉన్న పేదలకు భారీగా ఆర్థిక సాయం అందిస్తోందని కొనియాడారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు ?6 కోట్ల మేర జవీ=ఖీ నిధులు అందించినట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల భారం తగ్గి, ఆర్థిక భరోసా దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మల్లిపూడి వీరు, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, పలివెల రవి అనంత కుమార్, బోనేపల్లి శ్రీనివాస్, పంతాడి రాజు, అంబటి చిన్న, అల్లం రాజు, నల్లూరి శ్రీనివాస్, నూరుకుర్తి మోహన్, గాది శివరామకృష్ణ, ఎరిపిల్లి సత్తిబాబు, అంగాడి దుర్గారావు, చోడుపిల్లి ప్రేమానందం, వాసంశెట్టి చిట్టప్ప, చొక్కా గిరి, బొడ్డు శివాజీ, చింతపల్లి తాతారావు, చింతా సతీష్, తెప్పల రామలింగేశ్వరరావు, బూడి ప్రకాష్, రాళ్లపూడి ప్రకాష్, పాలిక నాని, కోడూరు కుమారస్వామి, రెడ్డనం సత్తిబాబు, సయ్యద్ అలీ, పొంగా బుజ్జి, అన్వర్, కోలా ఎల్లారావ్, అందనాపల్లి శ్రీనివాస్, కోడూరు నీలిమ, పట్నాల రాఘవమ్మ, సత్య, బుంగా నూకాలమ్మ, కుసుమ కుమారి, జీసీ పాణి తదితరులు పాల్గొన్నారు.

# పాణింగపల్లిలో వేణుగోపాల స్వామి ఆలయ శంకుస్థాపన చేసిన వాసంశెట్టి సత్యం



కె గంగవరం, ఆగస్టు 27:(జిఎస్ బి వార్త) : కె.గంగవరం మండలం పాణింగపల్లి లో గురువారం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సాంస్కృతిక విలువలను పరిరక్షించే కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ నిర్మాణం పాణింగపల్లి గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావడంతో పాటు భక్తుల విశ్వాసాలకు మరింత బలం చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల టిడిపి అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ సాంబశివరావు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేంద్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన సదస్సు




కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని కాకినాడ జిల్లా ఈగల్ విభాగం పిలుపునిచ్చింది. ఐజీపీ ఆకే రవికృష్ణ, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెదపూడి మండలం వేంద్ర గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం “డ్రగ్స్ వద్దు బ్రో” పేరిట విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ బృందం అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా మత్తుపదార్థాలు తీసుకోవాలని ఒత్తిడి చేస్తే ధైర్యంగా తిరస్కరించాలని సూచించారు. మాదకద్రవ్యాల కట్టడికి అమలు చేస్తున్న ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, ఈగల్ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద విధించే కఠిన శిక్షలతో పాటు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.?కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో మాదకద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ విభాగం ప్రతినిధి ఆంజనేయులు, పెదపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ మరియు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రత్నగిరి వనదుర్గమ్మ ఆలయంలో ఆరవరోజుకు చేరుకున్న "జాతర"

### శ్రీ వారాహి అమ్మవారుగా దర్శనమిచ్చిన వనదుర్గమ్మ
### ఘనంగా కుంకుమ పూజలు, చండీహోమాలు, సూర్యనమస్కారాలు.



అన్నవరం,(జి ఎస్ బి వార్త),ఆగష్టు – 27 : రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస జాతర మహోత్సవాలు ఆరవ రోజైన గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారు శ్రీ వారాహిమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయంలో అమ్మవారికి చండీహోమం, లక్ష కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు.ఉదయం 8.30 గంటల నుండి గణపతి పూజలు, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరుణలు, మంటపారాధన, నవగ్రహలింగార్చన, జపములు, చండీపారాయణలు, మూలమంత్రజపములు, నవవరార్చన, సూర్యనమస్కారములు, కౌముధిపూజలు (బాల), సువాసినీ పూజ, కలశస్థాపన, మండపారాధన తదితర పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయాన్ని పుష్పశోభితం గావించారు. సూర్యనమస్కాల కార్యక్రమాన్ని ఋత్వికులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ వారాహి మాత అవతారంలో వనదుర్గమ్మ శ్రావణమాస జాతర హోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన గురువారం శ్రీ వారాహి మాతగా అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుటకు ఉదయం నుండీ, రాత్రి వరకూ భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి, అమ్మవారిని దర్శించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.అమ్మవారు శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిస్తారు. ఆఖరి రోజైన నేడు ఉదయం 11 గంటలకు జరిగే చండీహోమం పూర్ణాహుతితో జాతర కార్యక్రమాలు సంపూర్ణమవుతాయి.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు వాచ్ డాగ్ తో క్షేత్రస్థాయిలో పటిష్టం గా అమలు

### జేసీ అపూర్వ భరత్

కాకినాడ,ఆగస్టు 27:(జిఎస్ బి వార్త) : జిల్లా లోని పంచాయతీ, రెవెన్యూ,ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ పరిధిలోని నీటి వనరులపై ఉన్న ఆక్రమణ లనుఅధికారులు పూర్తి సమన్వయంతో గుర్తించి, వెంటనే నిబంధనల ప్రకారం తొలగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఏలేరు డివిజన్, ఈస్ట్ర న్ డివిజన్, జలవనుల శాఖ ఇంజనీర్లు,జిల్లాపంచాయతీ అధికారులతో జేసీ అపూర్వ భరత్.. వాచ్ డాగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వాచ్ డాగ్ కమిటీ కార్యక్రమాల పురోగతిని జేసీ ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి– సహజ వనరులు భవిష్యత్ తరాల హక్కు అనే మూల సూత్రం తో ప్రభుత్వ భూములు, సహజ వనరుల దుర్వి నియోగాన్ని అరికట్టేందుకు వాచ్‌డాగ్ కమిటీని జిల్లాలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులనుఆదేశించారు. నీటి వనరులపై ఆక్రమణ లను డేటా ఆధారిత నిఘా, నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఆక్రమణలను గుర్తించి, తొలగింపుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు,సహజ వనరులకు సంబంధించిన అక్రమాలను ప్రజలు నేరుగా అధికారుల దృష్టికి తీసు కువచ్చే విధంగా ప్రత్యేక మొబైల్ యాప్,హెల్ప్‌లై న్ వంటి సౌకర్యాలను అందు బాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఆక్రమణలను గుర్తించిన వెంటనే వేగ వంతంగా సంబంధిత అధికారులు స్పందించి, ఆక్రమణలను తొలగించడం తో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో పని చేయాలని జేసీ సూచించారు. వాచ్‌డాగ్ కమిటీ ద్వారా ప్రభుత్వ భూములు,సహజ వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ మొదటి వారంలో ఏలేరు డివిజన్ లోని ఆక్రమణలను పరిశీలించడం జరుగు తుందని,రెండో వారంలో గొల్లపాలెం,ఆర్యావటం. మూడో వారంలోతాళ్ళరేవు, అన్నవరం పంచాయతీ లలో ఆక్రమణలను పరిశీలించడం జరుగు తుందని జేసీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పేనాయక్,డిపిఓ వి.రవికుమార్,ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈ రవికుమార్ ఇతర జలవనరుల శాఖ ఇంజనీర్లు కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్
### ఎస్సై కానిస్టేబుల్ పోస్టులు - 11 650 తక్షణమే భర్తీ చేయాలి




కాకినాడ సిటీ ఆగస్టు 27 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ డిమాండ్ చేశారు. గురువారం కాకినాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది యువత ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని, ఒకవైపు ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ మరోవైపు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. నిరుద్యోగ యువత పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి తక్షణమే ఉద్యోగ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగం లభించే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత కోచింగ్ ఫీజులు, పరీక్షల ఫీజులు, ప్రయాణ ఖర్చులు తదితర ఆర్థిక భారాలను భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిరుద్యోగ భృతి ద్వారా వారికి కొంత ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ గుర్తించి, ఎలాంటి జాప్యం లేకుండా నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిర్దిష్ట కాలపరిమితిలో పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు కూడా ప్రభావితమవుతున్నాయని, ఖాళీలను భర్తీ చేయడం ద్వారా పరిపాలనను మెరుగుపరచడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్, ఎస్సై 11,650 పోస్టులను తక్షణమే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎం. యుగంధర్ డిమాండ్ చేశారు. పోలీసు ఉద్యోగాల కోసం వేలాది మంది యువత సంవత్సరాలుగా శిక్షణ పొందుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, వారి ఆశలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. పోలీసు శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయడం వల్ల ఒకవైపు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయని, మరోవైపు పోలీసు శాఖలో సిబ్బంది కొరతను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను కేవలం హామీలు, ప్రకటనలతో కాకుండా ఆచరణాత్మక చర్యల ద్వారా పరిష్కరించాలని, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయడంతో పాటు కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టించాలని కోరారు. చదువుకున్న యువతకు వారి అర్హతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించాలని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అమలు చేయడం, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం, కానిస్టేబుల్--ఎస్సై 11,650 పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయడం వంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఇంకా నిర్లక్ష్యం చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబి. ఎం వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# సత్యగిరిపై అర్ధరాత్రి యువకుల "వీరంగం"

### పెండ్లి బృందంపై దాడి - అడ్డొచ్చిన సెక్యూరిటీపై పిడిగుద్దులు
### గంజాయి మత్తే కారణమా..?



అన్నవరం, (జి ఎస్ బి వార్త), ఆగష్టు – 27 : అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సత్యగిరిపై ఓ పెళ్లి బృందంపై అర్ధరాత్రి సమయంలో కొందరు యువకులు "వీరంగం" సృష్టించారు.మహిళలపై సైతం దాడికి పాల్పడ్డారు.వివరాల ప్రకారం,సర్పవరం ప్రాంతానికి చెందిన ఓ వివాహబృందానికి చెందిన వాహనాన్ని సత్యగిరిపై గల ఉచిత కల్యాణ మండపాల వద్ద కొందరు యువకులు కావాలని అటకాయించడంతో వివాదం చెలరేగింది. రాత్రి 2 గంటల సమయంలో జరిగిన ఈ వివాదంలో మద్యం సేవించి ఉన్న యువకులు పెండ్లి బృందంవారి కారు డ్రైవర్‌తో కావాలని వాగ్వాదానికి దిగారు. పెళ్లి బృందంలోని మహిళలతో సైతం కాళ్ళతో, కర్రలతోనూ దాడికి దిగారు. దుర్భాషలాడుతూ, పిడిగుద్దులతో దాడి చేసారు. మహిళలతో చాలా అసభ్యంగా ప్రవర్తించారు. గొడవ అడ్డుకునేందుకు ప్రయత్నించిన సెక్యూరిటీ గార్డు పైన కూడా పిడిగుద్దుల వర్షం కురిపించడంతో అక్కడ నుండి పరారయ్యాడు.

గంజాయి మత్తులో...! నర్సీపట్నం, పరిసర ప్రాంతానికి చెందిన ఈ యువకులు గంజాయి మత్తులో ఉండటం వలన తీవ్రంగా రెచ్చిపోయినట్లు తెలుస్తుంది.కావాలని గొడవ పెంచి, రణరంగం సృష్టించారు.పెండ్లి బృందం వారి కారును, సుమారు నాలుగు కార్లతో వెంబడించి పెండ్లి బృందంపై దాడికి పాల్పడి, చివరికి పరారగుటకు ప్రయత్నించగా,హరిహర సదన్ వసతి గదుల వద్ద యువకులను పెళ్లి బృందం గుర్తించి, దేవస్థానం హోంగార్డ్డు, సెక్యూరిటీ సిబ్బందికి ముగ్గురు యువకులను అప్పగించారు. కొందరు పరారయ్యారు.దేవస్థానం సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.

ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు దాడి సమాచారం అందుకున్న తక్షణం తొండంగి ఎస్ఐ జగన్మోహన్ సిబ్బందితో సత్యగిరికి చేరుకుని ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని నర్సీపట్నం, పరిసర ప్రాంతాలకు చెందిన యువకులుగా గుర్తించారు. గాయపడిన పెళ్లి బృందం, మహిళలను అంబులెన్సు రప్పించి ప్రథమ చికిత్స అందజేశారు. పెండ్లి ముహూర్తాలు అధికంగా ఉండే సమయంలో దేవస్థానం అధికారులు ముందుగా మేల్కొని అన్నవరం, తొండంగి పోలీసులతో రత్నగిరి, సత్యగిరులపై ప్రత్యేక గస్తీ నిర్వహిస్తే ఇటువంటి సంఘటనలను అరికట్టవచ్చని పలువురు పెండ్లి బృందాలవారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వివాహాల సమయంలో గతంలో దేవస్థానం ప్రత్యేక నైట్ సెంట్రీ డ్యూటీలు నిర్వహించేవారు.ప్రస్తుతం అవి లేకపోవడంతో గొడవలకు ఆస్కారం ఏర్పడుతుంది.

# నేడు కాకినాడ రూరల్ ఎంపీడిఓ కార్యాలయంలో "వన్ మంత్--వన్ విలేజ్ -- ఫోర్ విజిట్స్"

### కాకినాడ ఎంపీడిఓ కార్యాలయంలో ఉ. 10 గంటల నుంచి మ.01 గంట వరకు ప్రజల నుంచి నేరుగా అర్జీల స్వీకరణ..
### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ,ఆగస్టు 27:(జిఎస్ బి వార్త) : "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమాన్ని కాకినాడ రూరల్ నియోజకవర్గం స్థాయిలో ఈ నెల 28న కాకినాడ రూరల్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో వరుసగా రెండో వారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయి సమస్యలకు తక్షణం పరిష్కారించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈ నెల 28వ తేదీ శుక్రవారం, రమణియ పేటలోని కాకినాడ రూరల్ ఎంపీడిఓ కార్యాలయంలో ఉ.10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. కాకినాడ రూరల్ నియోజక వర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే డివిజన్, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు శుక్రవారం కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9:30 నిమిషాలకే విధిగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# యువతకు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ

### జె.ఎన్.టి.యు. కాకినాడ కోరమాండల్ ఇంటర్నేషనల్ మధ్య ఒప్పందం




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : గురువారం జె.ఎన్.టి.యు. కాకినాడ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మధ్య 27 ఆగస్టు 2026న సాంకేతిక అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది. మన దేశ యువతకు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించడం ద్వారా నైపుణ్యాల కొరతను తగ్గించేందుకు సాంకేతిక శిక్షణ ఎంతో అవసరమని జె.ఎన్.టి.యు. కాకినాడ ఉపకులపతి సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ పేర్కొన్నారు. కోరమాండల్ సంస్థను సందర్శించిన ఆయన, సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. పరస్పరం విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా యువతకు పారిశ్రామిక అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా వారికి ఉపాధి అవకాశాలకు మరింత చేరువయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ కోరమాండల్ సంస్థ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సందర్శించి, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వారు అభ్యసిస్తున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కోర్సుల ద్వారా లభించే ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులు ఉపకులపతికి వివరించారు. అనంతరం కోరమాండల్ సంస్థలో నిర్వహించిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఇరుపక్షాల ప్రతినిధులు సంతకాలు చేశారు. జె.ఎన్.టి.యు. కాకినాడ తరఫున రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తరఫున యూనిట్ హెడ్ కె. జగన్నాథం ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాలను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే విధంగా కోర్సులను రూపొందించి, తగిన శిక్షణ అందిస్తే వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు అందే మార్గం సుగమమవుతుందని తెలిపారు. కోరమాండల్ సంస్థ గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తొలి బ్యాచ్కు శిక్షణను విజయవంతంగా పూర్తిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. కోరమాండల్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం. జ్ఞానసుందరం మాట్లాడుతూ, సాంకేతిక నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. కోరమాండల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా విద్య, వైద్య రంగాల్లో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జె.ఎన్.టి.యు. కాకినాడ మరియు కోరమాండల్ సంస్థలు పరస్పరం విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఈ అవగాహన ఒప్పందం దోహదపడుతుందని యూనిట్ హెడ్ కె. జగన్నాథం తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 109 మంది విద్యార్థులకు జె.ఎన్.టి.యు. కాకినాడ ఉపకులపతి సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ సర్టిఫికెట్లను అందజేశారు. తదనంతరం జె.ఎన్.టి.యు. కాకినాడ బృందం కోరమాండల్ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకుంది. ఈ కార్యక్రమంలో రమణ భాగి (AVP-HR), వంశీకృష్ణ (AGM-CSR), యశోధరకృష్ణ, ప్రియాంబిక, వి. రవికుమార్, పి. పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. జె.ఎన్.టి.యు. కాకినాడ తరఫున రెక్టర్ ప్రొఫెసర్ పి. సుబ్బారావు, డైరెక్టర్లు ప్రొఫెసర్ శ్రీమతి ఎ. స్వర్ణకుమారి, ప్రొఫెసర్ ఎన్. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీగా ముమ్మిడి శివశంకర్



పిఠాపురం, ఆగస్టు 27: (జిఎస్ బి వార్త) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీగా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం ఫక్రుద్దీన్ పాలెంకు చెందిన ముమ్మిడి శివశంకర్ నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్కు, కాకినాడ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు ముమ్మిడి శివశంకర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా గ్రీవెన్స్ సెల్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని సంబంధిత పార్టీ నాయకత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ముఖ్యంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులకు పథకాలు అందకపోవడం, స్థానికంగా అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పార్టీ గ్రీవెన్స్ సెల్ ద్వారా ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తెలుసుకుని, వాటిని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని శివశంకర్ పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల తరఫున నిరంతరం పోరాడేందుకు తన బాధ్యతను వినియోగిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో, అంకితభావంతో నిర్వహించి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ముమ్మిడి శివశంకర్ స్పష్టం చేశారు.

# కేశవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం....




మండపేట (జిఎస్ బి వార్త): మండపేట మండలం కేశవరం గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ అకిరా కంటి ఆసుపత్రి లేజర్ ట్రీట్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. కేశవరం గ్రామ సచివాలయం–3 లో శిబిరాన్ని నిర్వహించారు. కంటి పరీక్షలు, కంటి ఒత్తిడి పరీక్షలు , ఫండస్ పరీక్షలు, కాటరాక్ట్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అవసరమైన వారికి లేజర్ చికిత్స అందిస్తారు. ఈ శిబిరానికి డాక్టర్ ఎన్ ప్రభాకరరావు డాక్టర్ కె చంద్రశేఖర్, డాక్టర్ బి సమబాన్ , డాక్టర్ ఎస్ సరోజ, డాక్టర్ టి కృష్ణ జ్యోతి , డాక్టర్ పద్మ లు హాజరై పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమం కేశ వరం సొసైటీ చైర్మన్, లారీ యూనియన్ ప్రెసిడెంట్ ఉండమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. కేశవరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు కర్రి తాతారావు, వుండమట్ల పాపారావు, కంటి పూడి శ్రీనివాసరావు, ఉండమట్ల రాంబాబు, అనదాస శ్రీనివాస్, ఉండమట్ల వీరేంద్ర, వుండమట్ల సురేష్, వుండముట్ట శ్రీను, బొర్రా వీశ రావు, సూర్యుడు, శ్రీను, బుజ్జి ,పెరుమాళ్ వుండమట్ల వెంకటేశ్వరరావు, బండారపు వెంకటేశ్వరరావు,బొర్రి సురేష్ ,చంద్రమల్ల ప్రకాష్,, చంద్రమల్ల సూరప్రకాశం, బులి రాజు ,గట్టి నాగేంద్ర అరవ సత్తిబాబు, సత్తి హరికృష్ణ ,రాజు ,చంద్రమళ ఏసయ్య చంద్రమళ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటికి వాయిదా పడ్డ జడ్పీ సర్వసభ్య సమావేశం

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా –జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తేది.28.08.2026 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10.30 గం.నుండి నిర్వహించబడుతుందని ముఖ్య కార్యనిర్వహణాధికారితెలిపారు. కావున గౌరవ ప్రజా ప్రతినిధులు, గౌరవ జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులు, జిల్లా అధికారులు సదరు సమావేశమునకు తప్పక హాజరు కావలసిందిగా తెలిపారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.